జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 234 విశాఖపట్నం | మంగళవారం 11 మే 2021 | 8 పేజీలు | వెల : 5.00

# 104 వ్యవస్థ పటిష్టంగా ఉండాలి:జగన్

## కోవిడ్ కట్టడి చర్యలపై.. సీఎం వైఎస్ జగన్ సమీక్ష



తాడేపల్లి,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: 104 వ్యవస్థ పటిష్టంగా పనిచేయాలని.. నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. 104 వ్యవస్థ బలోపేతంగా నడవాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని సీఎం అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో కోవిడ్ స్పెషల్ ఆఫీసర్లు, టాస్క్ ఫోర్స్ బృందంతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ, అధికారులు ప్రతి రోజూ మాక్ కాల్స్ చేసి పని తీరును పర్యవేక్షించాలని సీఎం సూచించారు. రద్దీ ఉన్న జిల్లాల్లో బెడ్ల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఆదేశించారు.

**ఆ మాట ఎక్కడా వినిపించకూడదు..**

"ఆక్సిజన్ సహా కావాల్సిన మౌలిక సదుపాయాలన్నింటినీ కూడా కల్పించండి. 104కు కాల్ చేసిన వెంటనే కచ్చితంగా స్పందన ఉండాలి. అవసరమైన వారికి వెంటనే బెడ్ కల్పించాలి. 104కు కాల్ చేస్తే ఫోన్ కలవలేదని, స్పందన లేదన్న మాట ఎక్కడా వినిపించకూడదు. బెడ్ అవసరం లేదన్న వారిని కోవిడ్ కేర్ సెంటర్లకు పంపించాలి. 104కు కాల్ చేసిన తర్వాత కోవిడ్ బాధితులకు కచ్చితంగా సహాయం అందాలి. నిర్ణయించుకున్న ఆస్పత్రుల్లో జర్మన్ హేంగర్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి. దీని వల్ల పేషెంట్లు బయట వేచి చూసే పరిస్థితులు తప్పుతాయి. అంతే కాక సత్వరమే వారికి వైద్యం అందుతుందని" సీఎం పేర్కొన్నారు.

**ఓ వర్గం మీడియా ప్రభుత్వంపై దుష్ప్రచారం..**

"ప్రతి ఆస్పత్రిలో కూడా ఆరోగ్య మిత్ర ఉండాలి. ఎవరైనా, ఏదైనా సమస్య ఎదుర్కొంటే ఫిర్యాదు చేయడానికి ప్రతి ఆస్పత్రిలో కూడా నంబర్ డిస్ ప్లే చేయాలి. వ్యాక్సినేషన్‌కు సంబంధించి ప్రస్తుతం ఉన్న పరిస్థితులను కూడా ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. వ్యాక్సినేషన్ అనేది కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంది. రాష్ట్రం నేరుగా వ్యాక్సిన్లు కొనుగోలు చేయాలనుకున్నా, ఎన్ని అమ్మాలో కేంద్రమే కంపెనీలకు నిర్దేశిస్తోంది. ఏ రాష్ట్రానికి ఎన్ని వ్యాక్సిన్లు అమ్మాలనే విషయాన్ని కేంద్రమే నిర్ణయిస్తోంది. కేంద్రం నిర్ణయించిన కోటా మేరకే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అది కూడా డబ్బును ముందుస్తుగా చెల్లించాల్సి ఉంటుంది. వ్యాక్సిన్ల ఉత్పత్తి, వాటి లభ్యత అనేవి రాష్ట్రం పరిధిలోని అంశాలు కావని, ఇవి కేంద్రం నియంత్రణలో ఉన్నాయన్న విషయం అందరికీ తెలుసు. అయినా, ఈ విషయాలన్నీ తెలిసి కూడా రాష్ట్రంలోని రాజకీయ వ్యవస్థలో ఉన్న కొందరు వ్యక్తులు, ఓ వర్గం మీడియా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోంది. దురుద్దేశ పూర్వకంగా ఈ ప్రచారాలు చేస్తున్నారు. కావాలనే ప్రజల్లో ఆందోళనను, భయాన్ని సృష్టిస్తున్నారని" సీఎం వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆ ఆలోచన చేయాలి..**

నెలకు కోటి వ్యాక్సిన్లు రాష్ట్రానికి సరఫరా అయ్యే పరిస్థితి భవిష్యత్తులో ఉంటే, రాష్ట్రంలో వ్యాక్సినేషన్ ప్రక్రియకు కనీసం 6 నెలలు పడుతోందని సీఎం తెలిపారు. ప్రస్తుతం ప్రస్తుతం సగటున నెలకు 19 లక్షలకు పైగా డోసులు మాత్రమే వస్తున్నాయన్నారు. వ్యాక్సిన్ల కొనుగోలుపై (మిగతా 2లో..)

## మీ జోక్యం అవసరం లేదు..

### వ్యాక్సిన్లపై సుప్రీంకు స్పష్టం చేసిన కేంద్రం



న్యూఢిల్లీ,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: ఇండియాలో వ్యాక్సిన్ల ధరలు, కొరత, నెమ్మదిగా సాగుతున్న ప్రక్రియపై విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది కేంద్ర ప్రభుత్వం. తమ వ్యాక్సినేషన్ విధానాన్ని సమర్థించుకున్న ప్రభుత్వం.. ఈ విషయంలో న్యాయవ్యవస్థ జోక్యం అనసవరం అని చెప్పడం గమనార్హం. వ్యాక్సిన్లపై నిర్ణయాలను మాకు వదిలేయండి. ఈ నిర్ణయాన్ని ప్రజల ప్రయోజనార్థం మెడికల్, సైంటిఫిక్ ఎక్స్‌పర్ట్స్ సూచనల మేరకు తీసుకున్నామని స్పష్టం చేసింది. ఆదివారం అర్ధరాత్రి వేళ సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. సోమవారం దీనిపై కోర్టు విచారణ జరపనుంది. వ్యాక్సిన్ల ధరలను మరోసారి పరిశీలించాలని గతవారం కేంద్రాన్ని ఆదేశించింది. అయితే ఈ విషయంలో మాత్రం కోర్టు జోక్యం వద్దని కేంద్రం వాదిస్తోంది. అత్యున్నత స్థాయిలో సంప్రదింపులు, చర్చలు జరిపిన తర్వాతే ఈ నిర్ణయాలు తీసుకున్నాం. ఇందులో న్యాయ వ్యవస్థ జోక్యం అనవసరం. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా పాలకులకే ఈ నిర్ణయాన్ని వదిలేయండి అని తన అఫిడవిట్‌లో కేంద్రం స్పష్టం చేసింది. (మిగతా 2లో...)

## ఆక్సిజన్ ట్యాంకులు, సిలిండర్లు, మెడిసిన్స్‌తో తీరానికి

విశాఖపట్నం,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: ఐఎన్ఎస్ ఐరావత్ నౌక విశాఖ తీరానికి చేరుకుంది. ఈ నెల 5వ తేదీన సింగపూర్ నుంచి విశాఖపట్నం బయలుదేరిన నౌక 8 క్రయోజనిక్ ఆక్సిజన్ ట్యాంకులు, 3898 ఆక్సిజన్ సిలిండర్లు, ఇతర మెడిసిన్స్ తీసుకువచ్చింది. సముద్ర సేతు ప్రాజెక్ట్ 2లో భాగంగా ఈస్టర్న్ నేవల్ కమాండ్ సేవలు అందిస్తోంది.





## ఈపాస్ ఉన్నవారికి మాత్రమే ఏపీలోకి ఎంట్రీ

అమరావతి , మే 10, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ–తెలంగాణ సరిహద్దు వద్ద ఏపీ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అనుమతి లేని వాహనాలను వెనక్కి పంపిస్తున్నారు. ఈపాస్ ఉన్నవారిని మాత్రమే ఏపీలోకి అనుమతిస్తున్నారు. అంబులెన్స్‌లు, వైద్య చికిత్సలకు అనుమతినిస్తున్నారు. అత్యవసర ఎంట్రీకి పోలీస్ సిటిజన్ సర్వీసెస్ యాప్‌కి అప్లై చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఏపీ అంబులెన్స్‌లను అడ్డుకుంటున్న తెలంగాణ పోలీసులు

విజయవాడ/కర్నూలు,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ–తెలంగాణ సరిహద్దుల వద్ద తెలంగాణ పోలీసులు కొత్త ఆంక్షలు విధించారు. ఏపీ అంబులెన్స్‌లను తెలంగాణ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఆస్పత్రి అనుమతి పత్రాలు తప్పనిసరి (మిగతా 2లో...)

## అసోం ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన హిమంత




డిస్పూర్,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: అసోం 15వ ముఖ్యమంత్రి బీజేపీ నేత హిమంత బిశ్వ శర్మ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జగదీశ్ ముఖీ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా, మాజీ ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్, త్రిపుర సీఎం బిప్లబ్? దేబ్?, మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా, మణిపూర్ సీఎం ఎన్ బీరెన్ సింగ్?, నాగాలాండ్ సీఎం నీఫ్యూ రియో తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు డౌల్ గోవింద ఆలయం, కామాఖ్యా దేవి దేవాలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. 126 స్థానాలు అసోం అసెంబ్లీకి మూడు విడుతల్లో ఎన్నికలు జరగ్గా.. బీజేపీ కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. బీజేపీ 60, ఏజీపీ, తొమ్మిది, యూపీపీఎల్ ఆరు స్థానాల్లో గెలుపొందాయి. ఆదివారం జరిగిన బీజేపీ సమావేశంలో శాసనసభా పక్ష నేత హిమంత బిశ్వ శర్మను ఎన్నుకున్నారు. దీంతో సర్బానంద సోనోవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు.

## దేశంలో స్వల్పంగా తగ్గిన రోజువారీ కరోనా కేసులు, మరణాలు



న్యూఢిల్లీ,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా ఉధృతి స్వల్పంగా తగ్గింది. గత నాలుగు రోజులుగా ప్రతిరోజూ నాలగు లక్షలకుపైగా పాజిటివ్ కేసులు, రెండు రోజులుగా 4 వేల కంటే అధికంగా మరణాలు నమోదవుతున్నాయి. తాజాగా ఈ పరంపరకు కాస్తా బ్రేక్ పడింది. ఆదివారం ఆ సంఖ్య 3.6 లక్షలకు పడిపోయింది. అదేవిధంగా మరణాలు కూడా నాలుగు వేల దిగువకు పడిపోయాయి.దేశవ్యాప్తంగా గత 24 గంటల్లో కొత్తగా 3,66,161 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 2,26,62,575కు చేరింది. ఇందులో 1,86,71,222 మంది బాధితులు కరోనా నుంచి కోలుకున్నారు. మరో 37,45,237 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. నిన్న ఉదయం నుంచి ఇప్పటివరకు మరో 3,754 మంది బాధితులు కరోనాతో మరణించడంతో (మిగతా 2లో...)



# రాజమండ్రి..అంతా మార్ఫింగా...?

రాజమండ్రి, మే 10, ':జగన్ కి వాస్తవాలు తెలియాలి. కానీ తమ పేరు ఎక్కడా బయటపడకూడదు. ఇదీ ప్రస్తుతం వైసీపీలో సీనియర్ల మనోగతం అంటున్నారు. అంతా బాగుంది అని జగన్ భావిస్తున్నారు. అందుకే ఎవరినీ ఆయన ఖాతరు చేయడంలేదు. ఇక లోకల్ బాడీ ఎన్నికలతో సహా అన్నీ జగన్ కి జై కొట్టడం కూడా సీనియర్లకు కొంత ఇబ్బందిగా మారింది. జగన్ తమ వైపు అసలు చూడని వేళ వారు నాలుగు గోడల మధ్యన గోడు వెళ్ళబోసుకుంటున్నారు అన్నది ఇప్పటిదాకా ప్రచారం. అయితే అది వాస్తవమే అని తాజాగా టీడీపీ అనుకూల మీడియా లీక్ చేసిన ఒక వీడియో చెబుతోంది. ఇందులో సగం నిజమే ఉందని వైసీపీ నేతలు అంటున్నారు అంటే అక్కడికేదే విషయం ఉన్నట్లే కదా లెక్క.జగన్ తీరు అలాగే ఉంది అంటున్నారు సీనియర్లు. జనాలు ఏమనుకుంటున్నారో ఆయనకు తెలిస్తే కదా అని ఎకసెక్కం ఆడుతున్నారు. బీజేపీ నుంచి వైసీపీలో చేరిన రాజమండ్రీ నేత ఆకుల సత్యనారాయణ ఇంట్లో కొందరు వైసీపీ కీలక నేతలు భేటీ అయి ఇలాగైతే ఎలా అని గాఢంగా నిట్టూర్చారుట. అంతటితో ఆగకుండా కరోనా విషయంలో జగన్ చేతులెత్తేశారు అని కూడా హాట్ హాట్ కామెంట్స్ చేశారుట. ఈ భేటీలో రాజమండ్రీ లోక్ సభ సభ్యుడు మార్గాని భరత్ తో పాటు రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ కూడా ఉన్నారని అంటున్నారు. వైఎస్సార్ హయాం నుంచి ఆ ఫ్యామిలీకి అతి పెద్ద నమ్మిన బంటు అయిన పిల్లి ఈ మీటింగులో కొంచెం అసంతృప్తిగా మాట్లాడారు అన్నదే సంచలనంగా ఉంది.మోస్ట్ అయిన పిల్లి సుభాష్ చంద్రబోస్ కి జగన్ ఉప ముఖ్యమంత్రి రెవిన్యూ వంటి కీలకమైన శాఖను ఇచ్చారు. అయితే శాసనమండలి రద్దు పేరు మీద ఆయన పదవి ఊడగొట్టేశారు. అయినా సరే గుర్తుంచుకుని రాజ్యసభకు పంపేశారు. ఇది ఏడుపదుల వయసులో పిల్లికి సరైన హోదావే అంటున్నారు. పైగా పిల్లి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడారు. ఆ మాటకు వస్తే ఆయన అంతకు ముందు ఎన్నికలలోనూ ఓడారు. సొంత నియోజకవర్గంలో పట్టు లేని పిల్లి సుభాష్ చంద్రబోస్ ని ఇంకా గౌరవించి పెద్దల సభకు పంపారని వైసీపీ నేతలు అంటూంటే పిల్లి మాత్రం మంత్రి పదవి పోయిందని రగిలిపోతున్నారుట. అందుకే ఆయన నోట జగన్ వ్యతిరేక మాట వచ్చిందని చెబుతున్నారు.ఇది ఎలా ఉందంటే అచ్చం తిరుపతి హ్యాటల్ లో ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు వీడియో కథ లాగే అంటున్నారు. అప్పుడు అచ్చెన్న కూడా వీడియో మార్ఫింగ్ అన్నారు. చివరికి మాత్రం సైలెంట్ అయ్యారు. అయితే పిల్లి సుభాష్ చంద్రబోస్ మాత్రం పూర్తిగా మార్ఫింగ్ అనడంలేదు. మేము భేటీ కావడం నిజం. మాట్లాడుకోవడం నిజం. కానీ ప్రభుత్వ వ్యతిరేక కామెంట్స్ చేయలేదు అని చెబుతున్నారు. అంటే సగం నిజమని ఆయనే ఒప్పుకున్నాక ఇక మ్యాటర్ పూర్తిగా అర్ధమైపోతోందిగా అంటున్నారు టీడీపీ నేతలు. ఇదిలా పక్కన పెడితే వారు అన్న మాటలు జగన్ కి వ్యతిరేకంగా ఉన్నాయనుకున్నా జనాలకు మాత్రం ఆమోదంగానే ఉన్నాయని కూడా అంటున్నారు. కరోనా వేళ దేని మీద నియంత్రణ లేకుండా ప్రభుత్వం పేదలను బలి ఇచ్చేస్తోందన్నదే జన ఘోష. దాంతో ఈ వ్యవహారంలో గట్టిగా ఏమైనా అన్నా కూడా సర్కార్ కే చిక్కు అనేల సీన్ ఉంది. ఇప్పటికైతే ప్రభుత్వ పెద్దలు గుంభనంగానే ఉండాలనుకుంటున్నారుట. మరో వైపు చూస్తే సీనియర్ల వేదన వాదన పిల్లి సుభాష్ చంద్రబోస్ ద్వారా బయట పడ్డాయా. పులివెందుల పులి జగన్ మెడలో పిల్లి గంట కడతారా అన్న చర్చ మాత్రం వైసీపీలో గట్టిగా సాగుతోందిట.



## కోవిడ్ సోకిన తల్లిదండ్రుల పిల్లలకు భరోసా- కలెక్టర్ ఏ.యండి . ఇంతియాజ్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి:మేము ఉన్నాం మీకు అండగా ... కోవిడ్ సోకిన తల్లిదండ్రుల పిల్లలకు భరోసా ... కృష్ణా జిల్లా చె లైన్ ఆధ్వర్యంలో సంరక్షణ – కలెక్టర్ ఏ.యండి . ఇంతియాజ్ . తల్లిదండ్రులు ఇద్దరు కరోనా సోకి ఆసుపత్రులో వైద్య చికిత్స పొందుతున్న , హోం క్వారంటైన్ లో ఉన్న వారి పిల్లలను కృష్ణా జిల్లా చెల్డ్ లైన్ సొసైటీ ద్వారా పునరావాసం కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.యండి . ఇంతియాజ్ తెలిపారు . స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం చెల్డ్ లైన్ , బాలల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ఏ.యండి . ఇంతియాజ్ మాట్లాడుతూ కరోనా సెకండ్ వెవ్ తీవ్రత వలన ఎక్కువ మంది కరోనాకు గురి అవుతున్నారన్నారు . అటువంటి సందర్భంలో భార్యభర్తలు , కుటుంబాలు కూడా కరోనా బారిన పడుతున్నారన్నారు . ఎవరైన తల్లిదండ్రులు ఇద్దరు కరోనా బారిన పడి వైద్య చికిత్స కోసం ఆసుపత్రులో చేరిన , కోవిడ్ కేర్ సెంటర్ లో ఉన్న , హోం ఐసోలేషన్లో ఉండి తగిన వసతి లేకపోయిన అటువంటి పిల్లలకు చెల్డ్ లైన్ ద్వారా తాత్కాలిక సంరక్షణ అందిస్తున్నామన్నారు . అటువంటి వారికి సహాయం కోసం 181 మరియు 1098 టోల్ ఫ్రీ నెంబర్లలకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వలన్నారు . అటువంటి పిల్లలకు తాత్కాలిక సంరక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు . తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన పిల్లలను చేరదీసి బాలల సంరక్షణ కేంద్రాల్లో రక్షణ కల్పించి పునరావాసం కోసం చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు . అటువంటి పిల్లల సమాచారన్ని వారి బంధులవులుగాని , చుట్టుపక్కల వారు గాని బాల సంరక్షణ కేంద్రం 181,1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెల్డ్ లైన్ నిర్వహకులు అరవ రమేష్ తెలిపారు .


## పాత్రికేయులకు నిత్యావసర సరుకులు పంపిణీ...

గన్నవరం,మే10( ప్రజాపాలన ప్రతినిధి):కరోనా విపత్కర పరిస్థితులలో ప్రాణాలను పణంగా పెట్టి వార్తలను ప్రజలకు చేరవేస్తున్న పాత్రికేయుల సేవలను ప్రతీఒక్కరూ గుర్తించాలని జై మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోగులమూడి.రాము పిలుపునిచ్చారు.సోమవారం గన్నవరంలోని జై మాలమహానాడు రాష్ట్ర కార్యాలయంలో పాత్రికేయులకు బియ్యం,నిత్యావసర సరుకులు,జీడిపప్పు, బాధం పప్పు, కిస్మిస్ లతో కూడిన 4 వేలు విలువ కలిగిన కిట్లను గోగులమూడి. రాము,రాష్ట్ర ప్రత్యేక సలహాదారులు గొట్టుముక్కల.రాజు పాత్రికేయులకు అందజేశారు.తొలివిడతగా 20మంది పాత్రికేయులకు కిట్ లు అందజేశామని త్వరలో మరికొంతమంది పాత్రికేయులకు నిత్యావసర సరుకులు అందజేస్తామని రాము తెలిపారు.నిస్వార్థంగా సేవ చేస్తున్న పాత్రికేయులకు అండగా ఉండాల్సిన ఆవశ్యకత,సమయం ఆసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో జై మాలమహానాడు స్టేట్ జనరల్ సెక్రటరీ గోవాడ. సునీల్ కుమార్, స్టేట్ కో ఆర్డినేటర్ కూర్మా.సురేష్ బాబు, పాత్రికేయులు పాల్గొన్నారు.



## మాజీ డీజీపీ ప్రసాద్‌రావు కన్నుమూత

గుంటూరు: మాజీ డీజీపీ ప్రసాద్ రావు గుండెపోటుతో అమెరికాలో కన్నుమూశారు. తీవ్రమైన ఛాతి నొప్పితో బాధపడుతున్న ప్రసాద్ రావును కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. అర్ధరాత్రి ఒంటిగంటకు ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. ప్రసాద్‌రావు గతంలో ఏసీబీ డీజీ, ఆర్టీసీ ఎండీగా పనిచేశారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా, హైదరాబాద్ సీపీ, విశాఖ ఎస్పీగా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ సంతాపం మాజీ డీజీపీ ప్రసాద్‌రావు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రసాద్‌రావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



ఏపీ గవర్నర్ సంతాపం..

మాజీ డీజీపీ ప్రసాదరావు మృతి పట్ల ఏపీ గవర్నర్ హరిచందన్ సంతాపం తెలిపారు. ప్రసాద్‌రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీఎం కేసీఆర్ ప్రగాఢ సానుభూతి..

మాజీ డీజీపీ ప్రసాద్‌రావు మృతిపట్ల తెలంగాణ సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. ప్రసాద్‌రావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పేద వర్గాలకు మేము సైతం

### ఆపదలో ఉన్న వారిని ఆపన్న హస్తం అందిస్తున్న కారంపూడి ప్రెస్ క్లబ్





కారంపూడి, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సమయంలో కరోనా సోకి ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు మరియు నిరుపేద వృద్ధులకు సేవ చేయడానికి కారంపూడి ప్రెస్ క్లబ్ ముందుకు వచ్చింది ఈ నేపథ్యంలో సోమ వారం కారంపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 20 మంది పేద వృద్ధులకు భోజనం పంపిణీ చేయడం జరిగింది. మండలంలో నిరుపేదలు ఆకలికి అలమటిస్తూ ఉన్న తరుణంలో ఎవరైనా ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి చెప్తే వెంటనే వారికి భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుంది అలాగే కరోన సోకి బయటకు రాలేని పరిస్తుతలలో మందులు సైతం బయటకు రాలేక ఇబ్బంది పడుతున్న వారు ఎవరైనా ఉన్నట్లైతే తమ దృష్టికి తీసుకురావాలని అంతేకాక ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వాలంటీర్లు సైతం తమ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము. కారంపూడి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో అటువంటి వారిని ఆదుకోవడానికి ముందుంటుంది అలాగే కరోనా బారినపడి హోమ్ కోరంటైన్ లో ఉంటూ భోజనం కూడా వండుకో లేని పరిస్థితుల్లో ఉన్నవారికి భోజన సదుపాయం కల్పిస్తామని మందులు తీసుకు రావడం చేస్తామని తెలిపారు. ఎవరు కూడా మరో విధంగా భావించకుండా ఇబ్బందులను తమ దృష్టికి తీసుకువస్తే అటువంటి వారికి సహాయం చేయడానికి కారంపూడి ప్రెస్ క్లబ్ ముందు ఉంటుందని ఈ విషయాన్ని గ్రహించాలని వారు కోరారు. మీ వివరాలను గోప్యంగా ఉంచటం జరుగుతుందని సభ్యులు తెలిపారు మండలంలో ఎవరికైనా మెడిసిన్ పరంగా కానీ ఆహారం పరంగానే ఇబ్బందులు ఎదురైతే ఈ క్రింది నెంబర్లకు 8074702783. 9966018474. 6301051108. 889723234. 8106269381 సంప్రదిస్తే ఫోను చేసిన కొద్దిసేపట్లోనే మీకు సహాయం చేయగలము అని తెలియపరచడం అయినది.

## డాక్టర్ పిల్లల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనాలు పంపిణీ

కారంపూడి, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో లాక్ డౌన్ కారణంగా పనులకు వెళ్ళలేక తిండిలేక అల్లాడుతున్న ప్రజలకు సోమవారం భారతీ పిల్లల హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లలు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వృద్ధులకు యాచకులకు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సాయి రాజేష్ జానీ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## 104 వ్యవస్థ పటిష్టంగా ఉండాలి:జగన్

(మొదటి పేజీ తరువాయి)

గ్లోబల్ టెండర్లకు వెళ్లే ఆలోచన చేయాలని సీఎం సూచించారు. అధికారులు అంతా కూర్చుని దీనిపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

"వ్యాక్సిన్ సెంటర్ల వద్ద, రద్దీ, తోపులాట పరిస్థితులు కనిపించకూడదు. వ్యాక్సిన్ ఎవరికి వేస్తారన్నదానిపై ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు స్పష్టంగా చెప్పాలి. దీనివల్ల వ్యాక్సినేషన్ సెంటర్ల వద్ద క్యూలు ఉండే పరిస్థితిని నివారించవచ్చు. వ్యాక్సినేషన్ సెంటర్ల వద్ద కుర్చీలు ఏర్పాటు చేసి, టీకా తీసుకునేవారికి సౌకర్యంగా ఉండేలా చూడాలి. అందిరికీ వ్యాక్సిన్ అందుతుందని, ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్ అందిస్తుందనే విషయాన్ని ప్రజలకు చెప్పాలి. 45 ఏళ్లకు పైబడి మొదటి డోస్ తీసుకుని, రెండో డోస్ కోసం వేచి చూస్తున్న వారికి వెంటనే వ్యాక్సిన్ అందించేలా చూడాలి. వీరికి వ్యాక్సిన్ పూర్కైన తర్వాత 45 ఏళ్ల పైబడ్డ వారికి వ్యాక్సిన్లు ఇవ్వడంపై దృష్టిపెట్టాలి.

**ముందు వారిపై దృష్టిపెట్టాలి..**

45 ఏళ్ల పైబడ్డ వారిపై కోవిడ్ ప్రభావం అధికంగా ఉన్నందున ముందు ఈ కేటగిరిలో ఉన్న వారిపై దృష్టిపెట్టాలి. జ్వరం వస్తే దాన్ని కోవిడ్ లక్షణంగా చూసి, వెంటనే మందులు ఇచ్చేలా చూడాలని, వైద్య నిపుణులు ఆ మేరకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని" సీఎం ఆదేశించారు. కమ్యూనిటీ ఆస్పత్రుల నుంచి బోధనాసుపత్రుల్లో పీఎస్‌ఏ ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. సత్వరమే వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టాలి..**

రెమ్డెసివిర్ ఇంజక్షన్లు బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. దీనిపై ఆడిట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో వినియోగంపై ఆడిటింగ్ ఉండాలని సీఎం పేర్కొన్నారు. రోగులకు అందుబాటులో ఉంచాలని, ఇంజక్షన్ల పేరిట రోగులను దోచుకునే వ్యవహారాలకు అడ్డుకట్ట వేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో కర్ఫ్యూ అమలవుతున్న తీరుపై ప్రతి జిల్లా నుంచి ప్రతి రోజూ నివేదిక ఇవ్వాలని డీజీపీకి సూచించారు. నిర్దేశించిన సమయంలో కర్ఫ్యూ అమలు చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల్లో ప్రతి బుధవారం కోవిడ్ రివ్యూ కమిటీలు సమావేశం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారులకు వివరించే అవకాశం కలుగుతుందని.. ఈ సమావేశంలో అందుతున్న ఫీడ్‌బ్యాక్‌ను పరిశీలించి సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

## ఏపీ అంబులెన్స్‌లను అడ్డుకుంటున్న తెలంగాణ పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

అని తెలంగాణ పోలీసులు అంటున్నారు. తెలంగాణలోకి వెళ్తున్న కోవిడ్ బాధితుల అనుమతిపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. తెలంగాణలో ఆసుపత్రిలో బెడ్ కన్ఫర్మేషన్, ఆసుపత్రి నుంచి అనుమతి ఉంటేనే అంబులెన్స్‌లకు అనుమతి ఇస్తున్నారు. సాధారణ ప్రయాణికులను మాత్రమే అనుమతిస్తున్నారు.

పుల్లూర్ టోల్ ప్లాజా వద్ద ఆంక్షలు..

తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జోగులంబా గద్వాల జిల్లా అలంపూర్ పుల్లూర్ టోల్ ప్లాజా వద్ద ఆంక్షలు విధించారు. ఇతర రాష్ట్రాల అంబులెన్స్‌లను తెలంగాణ పోలీసులు నిలిపివేస్తున్నారు. తెలంగాణలో ఆక్సిజన్, బెడ్స్ కొరత కారణంగా ఇతర రాష్ట్రాల రోగులకు అనుమతి నిరాకరిస్తున్నారు.

## దేశంలో స్వల్పంగా తగ్గిన రోజువారీ కరోనా కేసులు, మరణాలు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం మృతులు 2,46,116కు పెరిగారు. అదేవిధంగా కొత్తగా 3,53,818 మంది కరోనా నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటివరకు 17,01,76,603 మందికి కరోనా వ్యాక్సిన్ పంపిణీ చేశామని తెలిపింది.కొత్తగా నమోదైన పాజిటివ్ కేసులు, మరణాల్లో అత్యధికంగా మహారాష్ట్రలో ఉన్నాయి. రాష్ట్రంలో ఒకేరోజులో 48,401 కేసులు, 572 మంది మరణించారు. ఇక కర్ణాకటలో 47,930 మంది కరోనా బారినపడగా, 490 మంది బాధితులు మృతిచెందారు. కేరళలో 35,801 కేసులు నమోదవగా, ఉత్తరప్రదేశ్‌లో 296 మంది చనిపోయారు.కాగా, శనివారంతో ముగిసిన వారం నాటికి దేశవ్యాప్తంగా 27 వేలకుపైగా కరోనా బాధితులు మరణించగా, 27.4 లక్షల మంది కొత్తగా కరోనా బారినపడ్డారు. దేశంలో వారంలో ఇంత భారీగా పాజిటివ్ కేసులు, మరణాలు నమోదవడం ఇదే తొలిసారి.

## భక్తి విశ్వాసాలకు ప్రతీక రంజాన్



బాపట్ల,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం వేగేశన ఫౌండేషన్ కార్యాలయము వద్ద వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు రంజాన్ తోఫా అందజేతలి బాపట్ల నియోజకవర్గ ములో సుమారు 90మంది ఇమామ్ లకు,మౌజోమ్ లకు రంజాన్ తోఫా అందజేతవేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. కరోన కష్ట కాలంలో పేద ముస్లిం లు రంజాన్ పండుగను కరోన నియంత్రణ చర్యలను పాటిస్తూ ఆనందంగా జరుపుకోవాలని,అల్లా ప్రజలందరినీ కరోన వైరస్ నుండి కాపాడాలని ఆయన తెలిపరు. ఈ సందర్భంగా రంజాన్ తోఫా అందుకున్న లిమౌజోమ్,ఇమామ్ లు మాట్లాడుతూ...కరోన సమయంలో కూడా ముస్లింలకు ఆర్థిక సహాయం అంజేసిన వేగేశన నరేంద్ర వర్మ కి ధన్యవాదాలు తెలిపారు.మాట ఇచ్చాడు అంటే జీవితంలో మరిచి పోకుండా వారికి సహాయం చేసే గుణం ఒకే నాయకుడుకి ఉంది అంటే నరేంద్ర వర్మ ఒక్కరే అని పలు ముస్లిం నాయకుల ఆనందము వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు ,కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎపూరి భూపతి రావు ,మాజీ కర్లపాలెం మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాబు ,కర్లపాలెం మండల ఉపాధ్యక్షుడు గఫుర్ ,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్రరార్ ,ప్రచార కార్యదర్శి షైక్ షాకా ,పిట్టలవాని పాలెం మైనార్టీ నాయకులు షైక్ మీరా ,షైక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా కోటా



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:లయన్స్ క్లబ్ ఆఫ్ పొన్నూరు-నిడుబ్రోలు నూతన అధ్యక్షుడిగా కోటా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం క్లబ్ ఆవరణలో నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశం జరిగింది. గత సంవత్సరం అధ్యక్షుడుగా పనిచేసిన శ్రీనివాసరావు ను మరోసారి కూడా అధ్యక్షుడు భాద్యతలు స్వీకరించాలంటూ సమావేశంలో పాల్గొన్న కార్యనిర్వాహక సభ్యులంతా నిర్ణయించారు. దీనితో కోటా శ్రీనివాసరావు లయన్ మిత్రులకు సేవాభివందనములు,కృతజ్ఞతలు తెలిపారు.సభ్యులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలోనే మన క్లబ్ కు గుర్తింపు తీసుకువస్తానని తెలియజేసారు. తాను చేపట్టే సేవా కార్యక్రమాలకు అందరూ చేయూతనివ్వాలని కోరారు.

## పిడుగురాళ్ల ల్లో 500 బెడ్లతో క్వారెంటెన్ సెంటర్ ఏర్పాటు



పిడుగురాళ్ల, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: గురజాల నియోజక వర్గం పిడుగురాళ్ల పట్టణంలో 500 బెడ్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయుచున్న ఆక్స్ ఫాడ్ పాఠశాల లో సోమవారం జిల్లా నోడల్ ఆఫీసర్ చైతన్య గురజాల ఆర్డీవో పార్థసారథి క్యారెంటెన్ సెంటర్ కై పాఠశాలను పరిశీలించారు. క్యారెంటెన్ సెంటర్ కు వచ్చే బాధితుల కొరకు అన్ని సదుపాయాలు ఉన్నాయో లేదో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ వో పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ భాస్కరరావు ,ఎంపీడీవో కాశయ్య ,ఏఈ రాఘవేంద్ర తదితరులు వున్నారు.

## మంచినీటి ట్యాంకర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: లింగంగుంట్ల గ్రామ పంచాయతీ నందు సుమారు లక్షా 50 వేల రూపాయలతో పొన్నపాటి పేరిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ఈ కార్యక్రమంలో,ఎమ్మార్వో రమణ నాయక్ ,ఎండిఓ బూసిరెడ్డి ,పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి ,పొన్నపాటి విజయ్ ,లింగంగుంట్ల పిఏస్ ,మరియు నాయకులు పాల్గొన్నారు.





## వైస్సార్సీపీ టౌన్ అధ్యక్షుడు వరవకట్ట బుజ్జి, మాజీ కౌన్సిలర్ మున్ని ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ







నరసరావుపేట, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: గోపిరెడ్డి చారిటీస్ ఆధ్వర్యంలో వరవకట్ట లోని పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన వైఎస్ఆర్సిపి టౌన్ యూత్ అధ్యక్షుడు వరవకట్ట బుజ్జి మరియు 17వ వార్డు వరవకట్ట మాజీ వై ఎస్ ఆర్ సి పి కౌన్సిలర్ షేక్ మున్ని.సోమవారం నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సూచన మేరకు వరవకట్ట లోని పేద ముస్లిం కుటుంబాలకు వంద మందికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ వరవకట్ట బుజ్జి మాట్లాడుతూ కోవిడ్ సెకండ్ వేవ్ వలన వరవకట్ట లోని పేద ముస్లిం కుటుంబాలకు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. వారికి మేము ఎప్పుడూ అండదండలుగా ఉంటామని వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామని తెలిపారు. లాక్ డౌన్ లో కూడా మా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మా వరవకట్ట లోని పేద ప్రజలకు గతంలో గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో లో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారని తెలిపారు. వరవ కట్ట ప్రజలకు సహాయం చేయటానికి ఎప్పుడు నేనున్నానంటూ మన నరసరావుపేట శాసనసభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి ముందుంటారని , ముస్లిం కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటునందుకు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ సెకండ్ వేవ్ వలన ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగని ఇళ్లలోనే స్వచ్ఛందంగా జరుపుకోవాలని వరవకట్ట బుజ్జి తెలిపారు .అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యాక్సినేషన్‌పై పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం:ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి





నరసరావుపేట, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: వాక్సినేషన్ పై పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ అధైర్య పడవద్దని ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ అందుతుందని అన్నారు. కొన్ని కొన్ని సెంటర్ లో ఎక్కువ వ్యాక్సినేషన్ చేయించుకుంటాని కి ప్రజలు వచ్చి ఇబ్బందులు పడ్డారని అన్నారు .ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని నరసరావుపేటలో మూడు సెంటర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ హైస్కూల్ శంకర భారతి పురం స్కూల్, ప్రకాష్ నగర్ తిలక్ స్కూల్ , మున్సిపల్ హైస్కూల్ నందు సెంటర్ల లో వ్యాక్సినేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 31 తారీకు వరకు రెండోవ డోస్ ఇంజక్షన్ చేయించుకున్న వాళ్లే రావాలని తెలిపారు. వాలంటరీ ద్వారా ప్రతి ఇంటికి ఏ ఏ డేట్ లో వ్యాక్సినేషన్ వేస్తారో స్లిప్పులు పంపిణీ చేస్తామని తెలిపారు. పట్టణంలోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాక్సిన్ కొరత ఉన్న నేపధ్యంలో ప్రాధాన్యత ప్రకారం రెండవ డోసు, మొదటి డోసు , ఫ్రంట్ లైన్ వర్రీర్స్, వృద్దులు, 45 సం. నిండిన వారిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక సిద్ధం చేశామని ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రా రెడ్డి, ఎమ్మార్వో రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## మాస్క్ లేకపోతే జరిమానా తప్పదు:టూ టౌన్ సిఐ కృష్ణయ్య

మాస్క్ లేకపోతే జరిమానా తప్పదని పట్టణ ప్రజలకు టూ టౌన్ సిఐ కృష్ణయ్య హెచ్చరించారు. సోమవారం సత్తెనపల్లి రోడ్ లో కర్ఫ్యూరీ లో భాగంగా మాస్కులు లేకుండా రోడ్లపైట్క తిరిగే వాడిని గుర్తించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గా కృష్ణయ్య మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రజలు ఎవరైనా మాస్క్ లేకుండా బయటికి వస్తే ప్రభుత్వ నియమాల మేరకు జరిమానా తప్పదు అని టూ టౌన్ సి.ఐ కృష్ణయ్య అన్నారు. ప్రతి వ్యక్తి మాస్మాస్క్ ధరించాలని, శానిటైజర్ ను ఉపయోగించాలని, భౌతిక దూరం పాటించాలని కోరారు. ఇళ్ళల్లో నుండి బయటకు రావద్దని కోరారు . సత్తెనేపల్లి రోడ్డులో సి.ఐ క్రిష్ణయ్య, యెస్.ఐ సంధ్య రాణి మాస్క్ లేకుండా తిరుగుతున్న ప్రజలకు జరిమనా విధించారు..

## సత్తెనపల్లి లో ఆపరేషన్ మాస్క్



సత్తనపల్లి, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా :సత్తెనపల్లి పట్టణంలో కోవిడ్ ఉధృతి వుండటం తో బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ లు లేకుండా, పని బాట లేకుండా తిరుగుతున్న వెహికల్ వారిపై ప్రత్యేక దృష్టి సారించిన పట్టణ పోలీసు శాఖ పట్టణంలో యస్ ఐ రఘుపతి , వారి సిబ్బంది ఆధ్వర్యంలో అన్ని ప్రధాన రహదారుల్లో ప్రత్యేక పర్యవేక్షణ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కేసుల్లో నమోదు చేస్తున్నామని మీడియా కి తెలిపారు ...

## కరోనాలో ఆ "నలుగురు"



బెల్లంకొండ, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: మనిషిగా పుట్టడం గొప్పకాదు మంచిగా బ్రతకడం గొప్ప మంచిగా బ్రతకడం గొప్పకాదు పది మందికి సేవ చేయడం గొప్ప ఆ సేవలోనే మంచిని వెతుక్కుంటూ ముందుకు సాగిపోతేనే జన్మ సార్థకం అవుతుంది ఆ సార్థకత కు మారుపేరుగా నిలుస్తున్నారు లి"ఆ నలుగురు"లి బెల్లంకొండ గ్రామ పారిశుధ్య కార్మికులు (1)షేక్ కరీం (2) శ్రీను (3)వెంకయ్య (4)వెంకటేశ్వర్లు బ్రతికుండగా నలుగురు నీ సంపాదించుకో వాళ్లే నీవెంట వస్తారని ఏనాడో పెద్దలు చెప్పారు గాని అక్షరాల సత్యం గా కనిపిస్తుంది ప్రస్తుత సమయంలో జన్మనిచ్చిన పిల్లలు వదిలేసిన బంధువులు వదిలేసిన మేమున్నామంటూ ఈ నలుగురు కాటి వరకు కలిసొచ్చి మృతదేహాలకు సైతం బంధువులుగా నిలుస్తున్నారు కరోనా వేళ చూస్తున్నా కన్నీటి చారలు ఎన్నో దయనీయ గాథలు ఎన్నో అయినవారి అంతక్రియలు చేసేందుకే జనం ముందుకు రాని పరిస్థితులు. తమకు మేమున్నామంటూ ముందుకు వచ్చిన బెల్లంకొండ పంచాయతీ పారిశుధ్య కార్మికులు కరోనా మొదటి వేవ్ ప్రారంభం నుండి ఈ నలుగురు బెల్లంకొండ సచివాలయం నందు ప్రతినిత్యం గ్రామంలోని మురికి కాలువలో మురికి తీయడం రోడ్లు ఉంచడం మురికి కాలువలో బ్లీచింగ్ చల్లడం ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించడం ప్రతి వీధుల్లో హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారీ చేయడం తో గ్రామంలో కరోనా కేసులు తక్కువగా నమోదయ్యాయి అదే విధముగా కరోనా సెకండ్ వేవ్ అతి వేగముగా విస్తరించి ప్రజల ప్రాణాలను సైతం తీస్తుంది బెల్లంకొండ లో ఇప్పటివరకు ఇద్దరికీ దహన సంస్కారాలు చేసినట్టు వారు తెలిపారు కులాలకు మతాలకు అతీతంగా ఈ నలుగురు కరోనా మృతదేహాలకు దహన సంస్కారాలు చేస్తున్నారు ఈ విధంగా చేయడంతో పలువురి నుండి వీరు ప్రశంసలు పొందుతున్నారు వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి తో పోరాడి చనిపోయిన వ్యక్తులను దహన సంస్కారలకు కుటుంబీకులు ముందుకు రాని పరిస్థితుల్లో గ్రామ కార్యదర్శి దుర్గారావు మా లో భరోసా నింపడంతో ఇలాంటి సాహసోపేత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అదే విధముగా గ్రామ పంచాయితీ సర్పంచ్ గడ్డి పర్తి జ్యోతి సముద్రం సూచనలు సలహాలతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు క రోనా సెకండ్ వేవ్ విస్తృతంగా ఉన్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తతో తమ కుటుంబ సభ్యులతో ఉంటూ కరోనా మహమ్మారి ని అంతం చేయాలని వారు పిలుపునిచ్చారు అదే విధముగా బెల్లంకొండ సచివాలయ ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేశ్వర్లు ని బెల్లంకొండ గ్రామస్తులు అభినందించారు

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 11, మే 2021

# ఏ వెల్గుల కీ ప్రస్థానం?

పోలీసులపై అవనమ్మకంతో భయపడుతున్న సమాజం, న్యాయమూర్తులు నిష్పాక్షికంగా వ్యవహరిస్తారనే భరోసా లేని వ్యవస్థ, ఒక వ్యక్తి అమాయకత్వం లేదా అపరాధం, ఆ వ్యక్తి మతనేపథ్యం లేదా రాజకీయ విశ్వాసాలతో నిర్ధారింపబడుతున్న సంఘం–... ఇవీ, జాతీయస్థాయిలో 'గుజరాత్ నమూనా' పర్యవసానాలు. 'అత్యవసర పరిస్థితి' అనంతరం ఎన్నడూ లేని రీతిలో మనం రాజ్యాంగ ఆదర్శాలకు చాలా దూరంగా ఉన్నాం. రాజ్యాంగం అమలులోకి వచ్చిన పిదప ఎప్పుడూ చూడని విధంగా మన సామాజిక ఆచరణలు, నైతిక ప్రమాణాలు మరింతగా పతనమయ్యాయి. 'మోదీగుజరాత్‌లో ఒక సివిల్ సర్వెంట్ లేదా ఒక పోలీస్ అధికారి పదోన్నతి పొందాలంటే వ్యవస్థ వంచనలో తనకుతాను సంపూర్ణ భాగస్వామి కావాలి'. నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా, అమిత్ షా హోంమంత్రిగా ఉన్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం విషయంలోనూ ఆ వ్యాఖ్య ఒక వాస్తవంగా ఉన్నది. 2002లో గుజరాత్ మారణ కాండపై (ప్రస్తుతం నేను చదువుతున్న) ఒక కొత్త పుస్తకం –అశీశ్ ఖేతాన్ రాసిన 'అండర్ కవర్: మై జర్నీ ఇన్ టూ ది డార్క్‌నెస్ ఆఫ్ హిందూత్వ'–లోని నిశిత వ్యాఖ్య అది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన ఆ ఘోర మతతత్వ హింసాకాండను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే పరిశోధకులకు 'అండర్ కవర్' ఒక ముఖ్య ఆధార గ్రంథం. ఖేతాన్ పుస్తకం ఆ పైశాచిక గతం నిగ్గు తేల్చడమే కాదు వర్తమానంతోనూ నేరుగా సంభాషిస్తోంది. అప్పటి గుజరాత్ ఏలికలే ఇప్పటి దేశ పాలకులు కదా. 2014కి పూర్వం భారత ప్రభుత్వం ప్రచురించే ఆర్థిక గణాంకాలకు విశ్వసనీయత ఉండేది. ప్రపంచవ్యాప్తంగా వాటిని అంగీకరించేవారు. ఇప్పుడు వాటిని ఎవరూ నమ్మడం లేదు. ఆర్థికం, విద్య, ఆరోగ్యం లేదా ఎన్నికల నిధులు... ఇలా ఏ రంగానికి సంబంధించిన గణాంకాలు అయినా దగాకోరు లెక్కలు, నిజాన్ని కప్పిపుచ్చేవిగా ఉంటున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ ప్రవర్తనా రీతిని ప్రతిబింబిస్తున్నాయా అన్నట్టుగా అవి సత్యాలను వెల్లడించడం లేదు, పారదర్శకంగా ఉండడం లేదు. దేశపాలనలో గుజరాత్ నమూనా అనుసరణతో మరో పర్యవసానం చర్చ, అసమ్మతికి ఆస్కారం తగ్గిపోవడం. శాంతియుత అసమ్మతిని అణచివేసేందుకు మోదీ–షా సర్కార్ రాజ్యాధికారాన్ని నిర్హేతుకంగా, మితిమీరిన స్థాయిలో ఉపయోగిస్తోంది. నోటీసు జారీ చేయకుండా వ్యక్తులను అరెస్ట్ చేసి, జైళ్ళలో నిర్బంధించేందుకు పోలీసులు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలను పురిగొల్పుతున్నారు. వ్యక్తులను అరెస్ట్ చేసి, జైలులో పెట్టిన తరువాత వారికి వ్యతిరేకంగా 'సాక్ష్యాధారాలను' సమీకరిస్తున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరిగిన హింసాకాండను సాకుగా తీసుకొని ఆ ఘటనలతో సంబంధంలేని విద్యార్థి నాయకులను, మహిళా ఉద్యమకారులను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఆ హింసాకాండను బహిరంగంగా రెచ్చగొట్టిన బీజేపీ నాయకులపై కనీసం ఎఫ్ఐఆర్ దాఖలు చేసేందుకు సైతం నిరాకరించారు. ఈ కారణంగానే 'ఢిల్లీ పోలీసుల అనుచిత చర్యలు ఈ వృద్ధ పోలీసు మనస్సాక్షిని అమితంగా నొప్పించాయి'. అని జూలియో రిబెరో వ్యాఖ్యానించవలసివచ్చింది. న్యాయస్థానాల పనిదినాలు ముగిసి, న్యాయవాదులు అందుబాటులో లేని వారాంతపు రోజుల్లోనే అరెస్ట్‌లకు పాల్పడే పోలీసుల ప్రవృత్తి రాజ్య వ్యవస్థ దురుద్దేశాలను ప్రతిబింబిస్తోంది. 'చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం' (ఊపా)ను తరచు ఎవరో ఒకరిపై ప్రయోగించడం కూడా అందుకు మరో తార్కాణం. 'ఊపా ఒక అసాధారణ కఠోర చట్టం. పౌరుల హక్కుల విషయంలో రాజ్య ప్రాయోజిత ఉల్లంఘనలకు చట్టబద్ధమైన అధికారాలను కల్పించడమే ఊపా' అని న్యాయవ్యవహారాల విశ్లేషకుడు ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం. పౌరుల రాజకీయ అనుబంధాల ప్రాతిపదికన వారి పట్ల వ్యవహరించడం కేంద్రంలోను, బీజేపీ పాలిత రాష్ట్రాలలోనూ పోలీసుల పక్షపాత వైఖరికి మరో నిదర్శనం. రైతుల అహింసాత్మక ఆందోళనకు మద్దతుగా ఒక ట్వీట్ చేసిన పర్యావరణ కార్యకర్త ఒకరిని అరెస్ట్ చేసి దేశద్రోహ నేరంపై జైలుకు పంపారు. ప్రభుత్వ విధానాల పట్ల అసమ్మతి వ్యక్తం చేసిన వారిని కాల్చివేయాలని బహిరంగంగా పిలుపు మరింత నగ్నంగా, స్పష్టంగా వ్యక్తమవుతోంది. రిబెరో వలే నీతి నిజాయితీలకు సుప్రసిద్ధుడైన మరో విశ్రాంత పోలీస్ అధికారి విభూతి నారాయణ్ రాయ్, మధ్యప్రదేశ్‌లో ముస్లింల నివాసాలపై హిందుత్వ మూకలు దాడులు చేసిన తీరు తెన్నుల గురించి ఇటీవల ఒక వ్యాసంలో దిగ్భ్రాంతికరమైన వాస్తవాలను వెల్లడించారు. మూకలు దాడులు చేస్తుండగా పోలీస్ అధికారులు మౌనంగా చూస్తుండిపోయారని ఆయన పేర్కొన్నారు. నిజాయితీపరులైన పోలీసులు దౌర్జన్యకారులను నిరోధించడానికి ప్రయత్నించినప్పటికీ అధికారులు వారిని నివారించారని రాయ్ రాశారు. రిబెరో వలే విభూతి నారాయణ్ కూడా తన వృత్తిపరమైన భవిష్యత్తు గురించి ఆలోచించకుండా తన విధ్యుక్త ధర్మాన్ని. నిర్వహించిన అధికారి. ఇప్పుడు ఇటువంటి నిచ్చిన ఒక రాజకీయ వేత్త తన మంత్రి పదవిలో పదిలంగా ఉన్నాడు! పలు పట్టణాలలో రౌడీ యువకులు పేట పేటకు, వాడ వాడకు తిరుగుతూ ప్రజలకు సంబంధించిన ఒక విషయమై విరాళాలు ఇవ్వాలని వారిని డిమాండ్ చేస్తున్నా పోలీసులు చూస్తూ ఉండిపోతున్నారు! అధికారంలో ఉన్న రాజకీయవేత్తల ఆదేశాలను సీనియర్ పోలీస్ అధికారులు పాటించడం మన దేశంలో చాలా పురాతన పరిణామం. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలలోనూ ఇది మామూలే. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన పరిణామాలే ఇందుకు నిదర్శనం. మోదీ–షా సర్కార్ అయితే పోలీసు వ్యవస్థనే మతతత్వీకరణ చేసింది. నిజానికి ఇది కూడా కొత్త పరిణామం కాదు. 1980 దశకంలో ఉత్తర భారతావనిలోని పలు రాష్ట్రాలలో పోలీసులు అధిక సంఖ్యాక వర్గానికి చెందిన సంఘ వ్యతిరేక శక్తుల పట్ల మృదువైఖరితో వ్యవహరించడం, అల్ప సంఖ్యాకవర్గాలకు చెందిన చిల్లర నేరస్థుల పట్ల అత్యంత కఠోరంగా వ్యవహరించడం ఒక రివాజుగా ఉండేది. పోలీసుల ఆ పక్షపాత వైఖరే ఇప్పుడు నిజయితీపరులైన అధికారులు పోలీసు శాఖల్లో అంతకతకూ తగ్గిపోతున్నారు. ఆయన ఇంకా ఇలా రాశారు: 'మధ్యప్రపదేశ్‌లో ఒక కొత్త అలిఖిత పోలీసు నిబంధన పత్రం రూపొందింది. చట్టాన్ని ఉల్లంఘిస్తున్నవారిని నిరోధించకూడదని ఆ కొత్త పత్రం సూచిస్తోంది. గజదొంగలు, గొంతులు కోసే వాళ్ళకే సహకరించాలని వారి బాధితులు ఇళ్ళను వదిలి శరణార్థులుగా వెళ్ళిపోయేలా చేయాలని కూడా అది నిర్దేశిస్తోంది'. నరేంద్ర మోదీ పాలనలో గుజరాత్ గురించి అశీశ్ ఖేతాన్ ఇంకా ఇలా వ్యాఖ్యానించారు: 'మతతత్వ పక్షపాతాన్ని చూపని ప్రభుత్వ సంస్థ, రాజ్య విభాగం లేనేలేదు. సాక్ష్యాధారాలను సృష్టించడంలో గుజరాత్ పోలీసులు నిపుణులయ్యారు...' 2014 వేం అనంతరం కేంద్రప్రభుత్వ స్థాయిలో వివిధ సంస్థలు, ఏజెన్సీలలో మతతత్వ వైఖరులు బాగా పెచ్చరిల్లి పోయాయి. అలాగే రాజకీయాలలో లంచాలు తీసుకోవడం, బలవంతపు వసూళ్ళకు పాల్పడడమూ పెరిగి పోయింది. భారత రాజకీయాలలో డబ్బు, ప్రభుత్వ యంత్రాంగం మొదటి నుంచీ కీలకపాత్ర నిర్వహిస్తూనే ఉన్నాయి. అయితే 2014కి ముందు ఇప్పటిలా స్పష్టమైన, నిర్ణాయక పాత్ర వహించలేదు. అధికార పార్టీ ప్రచార ప్రాధాన్యతలు ఎన్నికల షెడ్యూలును నిర్ణయించడంపై ప్రభావాన్ని చూపుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఉపయోగించుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనూ జరిగింది. అయితే బీజేపీ ప్రభుత్వం ఆ దుర్వినియోగాన్ని పూర్తిగా ఒక కొత్త, భిన్న స్థాయికి తీసుకువెళ్ళింది. ప్రతిపక్షాల ప్రభుత్వాలను పడగొట్టడంలో ప్రభుత్వ దర్యాప్తుసంస్థలు, బీజేపీ అపార ధనవనరులు ఎలా కలసికట్టుగా పనిచేస్తున్నాయనడానికి కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంభవించిన పరిణామాలే రుజువు. ఈ వ్యాసం రాస్తున్న సమయంలోనే తమిళనాడులో ఒక ప్రముఖ ప్రతిపక్ష నేత కుటుంబ నివాసాలు, వ్యాపార కార్యాలయాలపై కేంద్రప్రభుత్వ సంస్థల దాడులు జరిగాయి. అసోంలో బీజేపీ మంత్రి ఒకరు తన రాజకీయ ప్రత్యర్థిపై జాతీయ దర్యాప్తుసంస్థను ఉసిగొల్పుతామని బహిరంగంగా బెదరించాడు. గుజరాత్‌లో అధికారాన్ని సంపూర్ణంగా సొంతం చేసుకోవడంలో మోదీ–షా లకు సివిల్ సర్వెంట్స్, పోలీస్ అధికారులుబీ మీడియా, న్యాయవ్యవస్థ సంపూర్ణంగా సహకరించాయి. దేశవ్యాప్తంగా అధికారాన్ని కైవసం చేసుకొని, సుస్థిరపరచుకునేందుకు కూడా గుజరాత్‌లో ఆచరించిన పద్ధతులనే దేశ పాలనలోనూ మోదీ–%––%షా అనుసరిస్తున్నారు. అయితే ఇంతవరకు సంపూర్ణ విజయాన్ని సాధించలేక పోయారు. ఇందుకు మూడు కారణాలు ఉన్నాయి. అవి: పలు ప్రధాన రాష్ట్రాలలో బీజేపీ అధికారంలో లేకపోవడంబీ ప్రధాన హిందీ పత్రికలు, పలు ఇంగ్లీష్, హిందీ టీవీ ఛానెల్స్ బీజేపీకి అనుకూలంగా ఉన్నప్పటికీ, కొన్ని ఇంగ్లీష్ పత్రికలు, వెబ్ సైట్లు స్వతంత్రంగా ఉండడంబీ న్యాయస్థానాలు విరికితనంతో వ్యవహరిస్తున్నప్పటికీ (ముఖ్యంగా బెయిల్ మంజూరు వ్యవహారాలలో), అప్పుడప్పుడూ వ్యక్తిగత హక్కులు, భావ స్వేచ్ఛకు మద్దతుగా ఎవరో ఒక న్యాయమూర్తి తీర్పులు వెలువరించడం. అయితే మోదీ%––%–షా దేశాన్ని ఏ దిశగా తీసుకు వెళ్ళదలుచుకుంటున్నదీ, దేశం ఎక్కడకు వెళుతున్నదీ స్పష్టమే. మరోసారి అశీశ్ ఖేతాన్‌ను ఉటంకిస్తాను: 'చట్టం ప్రతిఘటన లేకుండా అధిక సంఖ్యాకవర్గాల ఎదురులేని పాలనబీ రాజ్యాంగవాద స్ఫూర్తి, సారం లోపించిన పై పై మెరుగుల ప్రజాస్వామ్యంబీ మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలను అన్ని విధాల బలహీనపరచడంబీ హిందూ మితవాద ఆందోళనకారులు నిర్భయంగా, పూర్తి స్వేచ్ఛతో వ్యవహరించేందుకు అనుమతినివ్వడంబీ అధికారపక్ష భావజాలాన్ని వ్యతిరేకించే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించడంబీ మానవహక్కుల కార్యకర్తలు, సంస్థలను శిక్షించడంబీ అసమ్మతివాదులు, రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు సంస్థాగత అధికారాలను, న్యాయప్రక్రియలను దుర్వినియోగ పరచడం..... భారత్‌లో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా జరుగుతున్నాయి'. పోలీసులపై అపనమ్మకంతో భయపడుతున్న సమాజం, న్యాయమూర్తులు సైతం నిష్పాక్షికంగా వ్యవహరిస్తారనే భరోసా లేని వ్యవస్థ, ఒక వ్యక్తి అమాయకత్వం లేదా అపరాధం, ఆ వ్యక్తి మతనేపథ్యం లేదా రాజకీయ విశ్వాసాలు, ఆచరణలతో నిర్ధారింపబడుతున్న సంఘం– ఇవీ, జాతీయస్థాయిలో 'గుజరాత్ నమూనా' పర్యవసానాలు. సంస్థాగత దృక్పథాలలో (1975%––%–77) అత్యవసర పరిస్థితి అనంతరం ఎన్నడూ లేని రీతిలో మనం రాజ్యాంగ ఆదర్శాలకు చాలా దూరంగా ఉన్నాం. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన పిదప ఎన్నడూ లేని విధంగా మన సామాజిక ఆచరణలు, నైతిక ప్రమాణాలు మరింతగా పతనమయ్యాయి.

# తెలంగాణ తొలిపొద్దు కాళోజీ నారాయణరావు - ఒక పరిశీలన !

"ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక" అని ఒక్క వాక్యంతోనే సాహిత్యం విలువేంటో తెలియజేసిన గొప్పవ్యక్తియే కాళోజి. తెలుగులోనే కాకుండా ఉర్దూ,హిందీ,మరాఠీ, కన్నడ,ఇంగ్లీష్ భాషల్లో ప్రావీణ్యంకలిగి,పలురచనలు చేసి ప్రఖ్యాతిగాంచారు."పుట్టుక నీది – చావు నీది– బతుకంతా దేశానిది" అంటూ జయప్రకాశ్ నారాయణ మరణించినపుడు ఏకవాక్యంతో సందేశాన్నిచ్చే సాహితీవేత్తని చెప్పకతప్పదు. అలాగే "హింస తప్పు – రాజ్యహింస మరీతప్పు" అని పాలకవర్గానికి హెచ్చరికలు జారీచేసే నినాదాలు ఎన్నో ఆయన కలం నుంచి జారిపడ్డాయి ." సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించి,ప్రజలపట్ల తనకు మక్కువ ఎక్కువని తెలియజేశారు .నిజాం పాలనకాలంలో వారి పనితీరును,ప్రజలపై నిరంకుశ పోకడ ను ఎప్పటికప్పుడు ఎండ గడుతూ ఎన్నో రచనలుచేసి,అప్పటి నిజాంరాజు ఆగ్రహానికిగురై కూడా,మరింత తీవ్రంగా అంకితభావంతో అక్షరంసంధించి 1939 మరియు 1943లలో రెండుసార్లు జైలుకుకూడా వెళ్లి తన ధైర్యసాహసాలను నిరూపించుకున్నారు.

బాల్యం:

''కాళోజి– కాళన్న'' గా సుపరిచితులయిన రఘుదీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరామ్ రాజా కాళోజి 1914 సెప్టెంబర్ 9న కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో రట్టిహళ్లి అనే గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మ కన్నడిగుల ఆడపడుచు, తండ్రి కాళోజీ రంగారావు రాష్ట్రీయుడు. కాళోజీ జన్మించిన అయిదారు నెలలకే తన తల్లి చనిపోవడంతో అన్న కాళోజి రామేశ్వరరావు అమ్మగామారి తన తమ్ముడు కాళోజిని పెంచి పెద్దచేశాడు. వారి కుటుంబం బీజాపూర్ నుండి వరంగల్ జిల్లా మడికొండలో స్థిరపడింది. 1940 లో రుక్మిణి బాయ్ తో వివాహం జరిగింది.

విద్యాభ్యాసం:

హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయ పాఠశాలలో కొంతకాలం చదివి ఆ తరువాత సిటీకాలేజీలోనూ,హన్మకొండలోని కాలేజియేట్ ఉన్నత పాఠశాలలోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషన్ పూర్తిచేశాడు. 1939లో హైదరాబాదులో హైకోర్టుకు అనుబంధంగానున్న న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రంలో పట్టాపొందాడు.

ఉద్యమ స్ఫూర్తి:

విద్యార్థిదశ నుండే ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్నారు. 1930లో గ్రంథాలయోద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొని,తెలంగాణలోని ప్రతిగ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది ఆయన ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని పాతిక సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామ్ ఆంధ్ర మహాసభ,హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ తో కాళోజి అనుబంధం విడదీయరానిది అని చెప్పవచ్చు. మాడపాటి హనుమంతరావు,సురవరం ప్రతాపరెడ్డి,జమలాపురం కేశవరావు,బూర్గుల రామకృష్ణారావు ,పీవీ నరసింహారావు వంటి వారితో కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్ లో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింపచేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖులలో ఇతను ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945లో పరిషత్తు ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ,ధైర్యసాహసాలకు ఆయనకు ఆయనే సాటి అని చెప్పవచ్చు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు అతనికి నగర బహిష్కరణశిక్ష విధించడం జరిగింది. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు,వారిని నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో ఆయన పాత్ర అనన్యం అని చెప్పవచ్చు.

సమాజంలోని అసమానత్వం, అవినీతిని ఎండగడుతూనే,వివిధ సమస్యలతో బాధపడే వారిని చూస్తూ,కంటనీరు తెచ్చుకొని వారికోసం పాలకపక్షాలపై వ్యతిరేకంగా రచనలుచేస్తూ,పేదలపక్షాన నిలిచిన మహోన్నత వ్యక్తి అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతెందుకు సమాజంలో ప్రతిఒక్కరూ ధైర్యసాహసాలతో ప్రశ్నించే తత్వాన్ని నేర్చుకోవాలని చాటిచెప్పిన మహానుభావుడాయన. ఎక్కడైనా,ఎవరైనా తనవారి కోసమే స్వార్థంగా ఆలోచించే తరుణంలో, ప్రతిఒక్కరి బాధను తనబాధగా భావించి రచనలుచేసి ఎందరికో ఆదర్శప్రాయం అయ్యాడంటే ఎలాంటి వ్యక్తిత్వమో అర్థంగాకమానదు. అందుకే ఇలాంటి వ్యక్తుల గురించి ప్రస్తావించాలంటే ''చెబితే రామాయణమంతా – వ్రాస్తే మహాభారతమంతా'' ఉంటుందనడంలో సైతం ఎలాంటి అవాస్తవం లేదు.

రాజకీయ జీవితం:

1958లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎన్నుకోబడి ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా పనిచేశారు. సారస్వత పరిషత్ వ్యవస్థాపక సభ్యుడిగా,ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యుడిగా,తెలంగాణ రచయిత సంఘం అధ్యక్షునిగాను,1957 – 61 కాలంలో గ్లోసరి కమిటీ సభ్యునిగా పనిచేశారు. 1977లో ఖమ్మంజిల్లా సత్తుపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుపై పోటీ చేశాడు కానీ ఓడిపోవడం జరిగింది. చివరికి 2002 నవంబర్ 13న తుదిశ్వాస విడిచారు.

రచనలు:

మరాఠీ,ఇంగ్లీషు,ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర భాషాగ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. ఆయన రాసిన కొన్ని రచనలను పరిశీలిస్తే..

1. అణా కథలు
2. నా భారతదేశ యాత్ర
3. పార్థివ వ్యయము
4. కాళోజి కథలు
5. నా గొడవ
6. జీవన గీత
7. తుది విజయం మనది
8. తెలంగాణ ఉద్యమ కవితలు
9. ఇది నా గొడవ
10. బాపు! బాపు!! బాపు!!!
11. 1943లోనే అతని కథలన్నీ "కాళోజీ కథలు" అనే పేరుతో అప్పటి హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణా గ్రంథమాల సంస్థ తన 14 వ ప్రచురణగా ప్రచురించింది.

పురస్కారాలు,గౌరవాలు:

1992లో భారత దేశ రెండో అత్యున్నత పురస్కారమైన పద్మ విభూషణ్ అవార్డు.

1972లో తామ్రపత్ర పురస్కారం.

1968లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేత ''జీవన గీత'' రచనకు అనువాద పురస్కారం.

బూర్గుల రామకృష్ణారావు మెమోరియల్ మొదటి పురస్కారం.

1981లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే సత్కారం.

" ప్రజాకవి " అనే బిరుదు ప్రధానం.


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అనేక సాహితీ సంఘాల చే సన్మానాలు.

రామినేని ఫౌండేషన్ అవార్డు.

1992లో కాకతీయ విశ్వవిద్యాలయం చే గౌరవ డాక్టరేటు.

1996లో సహృదయ సాహితి విశాఖ వారి గురజాడ అవార్డు.

1996లో కళాసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారాలు అందుకున్నారు.



ముగింపు:

వర్తమాన కవులు,రచయితలు ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని తమ రచనలు గావిస్తూ,ప్రజలపాలిట నిలుస్తూ, అన్యాయాన్ని ఎదిరిస్తూ,సామాన్య ప్రజానీకాన్ని ఎప్పటికప్పుడు ప్రేరణ కల్పిస్తూ... అందరికీ న్యాయం కలిగేలా చూస్తూ, నిస్వార్థంగా మనుగడసాగిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. అలాగే ఇలాంటి మహోన్నత వ్యక్తికి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న పురస్కారం అందే టట్లు కృషి చేయడానికి సాహితీవేత్తలు రచయితలు కవులు కళాకారులు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఆశిద్దాం.

**కె. అంజిలమ్మ,**
**8500033855.**

# శాశ్వత కోవిడ్ టీకా సెంటర్ ను పరిశీలించిన ఎంపీడీవో డీజే నాయక్



బెల్లంకొండ,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు శాశ్వత కోవిడ్ టీకా సెంటర్ను ఏర్పాటు చేయడం జరిగిందని బెల్లంకొండ ఎంపీడీవో డీజే నాయక్ తెలిపారు బుధవారం నుండి సెకండ్ డోస్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ నెల 31వ తేదీ వరకు మొదటి డోస్ వ్యాక్సిన్ నిలిపి వేయడం జరిగిందని జూన్ నెల తర్వాత నుండి కొవిడ్ మొదటి డోస్ ప్రక్రియ మళ్ళి పునరావతం అవుతుందన్నారు కావున మే నెల 31వ తేదీ వరకు ప్రజలు కోవిడ్ మొదటి డోస్ కొరకు ఆన్లైన్ లో బుకింగ్ చేసుకోరాదని ఒకవేళ మే నెల పదవ తారీకు ఎవరైనా కోవిడ్ మొదటి డోస్ కొరకు బుకింగ్ చేసుకుని ఉన్నప్పటికీ వారి స్లాట్ రద్దు చేయడం జరుగుతుందని వారు తెలిపారు 12. 5 .2021 నుండి 31. 5 .2021 వరకు బెల్లంకొండ జడ్పీహెచ్ఎస్ నందు జరుగు కోవిడ్ రెండవ డోస్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు రెండవ డోస్ టీకా వేయించుకోవాలి సిన వ్యక్తికి సమాచారము గ్రామ వార్డు సెక్రటరీ లేదా వాలంటరీ ఆశా వర్కర్ ద్వారా 24 గంటల సమయం ముందుగా తెలియజేయడం జరుగుతుందని వారికి కూపన్ కూడా జారి చేసి కూపన్ కలిగిన వ్యక్తులకు మాత్రమే రెండవ డోసు టీకా కొరకు వ్యాక్సినేషన్ సెంటర్లో అనుమతి ఉంటుందని ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించాలని వారు కోరారు రెండవ డోస్ టీకా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వేయడం జరుగుతుందని వారు తెలిపారు రెండవ డోసు టీకా లబ్ధిదారులు భౌతిక దూరం పాటిస్తూ వ్యాక్సినేషన్ సెంటర్లో ఉన్న తరగతి గదిలో వేచి ఉండాలని టిక వేయించుకున్న వ్యక్తి తదుపరి పరిశీలన నిమిత్తం 30 నిమిషాల పాటు వారికి కేటాయించిన సీట్లలో వేచి ఉండాలని 30 నిమిషాలు సమయం గడిచిన తర్వాత టిక వేయించుకున్న వ్యక్తులు బయటకు వెళ్లవచ్చని వారు తెలిపారు ఈ కోవిడ్ రెండవ డోస్ టీకా కార్యక్రమమును మండల ప్రజలు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ తాసిల్దార్ టి. మస్తాన్ ఎస్ ఐ. కె. రాజశేఖర్. ఏఎస్ఐ ముసలా రావు చంద్రాజుపాలెం పి హెచ్ సి వైద్యులు వి. ప్రదీప్ బెల్లంకొండ విఆర్ఓ వెంకయ్య. బెల్లంకొండ సచివాలయ సెక్రటరీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ మస్తాన్ మరణం పార్టీకి, ట్రేడ్ యూనియన్లకు తీరనిలోటు

**– ఎ.ఐ.టి.యు.సి. చీరాల కార్యదర్శి బత్తుల.శ్యామ్యూల్**

చీరాల(ఒంగోలు) : ఒంగోలునగరసమితి సిపిఐ కార్యదర్శి,ఎ.ఐ.టి.యు.సి. జిల్లా కార్యనిర్వాహకులు కామ్రేడ్ యస్ కె.మస్తాన్, చెన్నైలో కరోనకారణంగా మరణించుట చాలా బాదాకరమైనవిషయమని ఎ.ఐ.టి.యు.సి.చీరాల కార్యదర్శి బత్తుల.శ్యామ్యూల్ అన్నారు. మెడికల్ డిపార్టుమెంటులో పనిచేసి, రిటైర్మెంటు తరువాత కమ్యూనిష్టు పార్టీకి,జిల్లా ట్రేడ్ యూనియన్లబాధ్యతలు ఎంతో నిజాయితీగా, కార్మిక సమస్యల పరిష్కారంకొరకు, నిరంతరం పనిచేసే మస్తాన్ మరణం పార్టీకి, ట్రేడ్ యూనియన్‌కు తీరనిలోటు. కార్మికులను కార్మికనాయకులను ఎంతో ఆప్యాయంగా పలకరించే మంచిమనిషి, అకస్మాత్తుగా మరణించడం జీర్ణించుకోలేనిది. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాడసానుభూతిని, శ్యామ్యూల్ తెలియజేసారు.

## స్పందించు - ప్రాణవాయువు అందించు కార్యక్రమానికి 1. 50 వేలు వితరణ

**గ్రేటర్ రాయలసీమ భారత్ పెట్రోలు పంప్స్ డీలర్స్ అసోసియేషన్**

అమరావతి, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా రెండవ దశ మూలంగా ప్రతి రోజు కొన్ని వేల పాజిటివ్ కేసులు బయట పడుతున్నాయి, వేల మంది ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో చేరుతున్నారు. చాల మంది సుదూర ప్రాంతాల నుండి ఆర్ డి టి ఆసుపత్రి , జిల్లా సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, క్యాన్సర్ కేర్ ఆసుపత్రులలో అడ్మిషన్ దొరక్క పడిగాపులు కాస్తున్నారు. ప్రాణవాయువు లేక చాల మంది రోగులు మృత్యువాత పడుతున్నారు. ఎందరో దాతలు ముందుకు వచ్చినా పడకల కొరత, ఆక్సిజన్ కొరత, మందుల కొరత ఉంటూనే ఉంది. సమాజం విపత్కర పరిస్థితులలో ఉన్నప్పుడు ప్రభుత్వం తో పాటు పౌర సమాజం, ధార్మిక సంస్థలు, ఛారిటీ అసోసియేషన్లు, సామాజిక సేవ రంగ సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో భాగంగా ప్రజా ఆరోగ్య వ్యవస్థను పటిష్ట పరచడానికి అలాగే జిల్లాలో సమర్థ వంతంగా పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆసుపత్రి కి జిల్లా ప్రజలు చేసుకున్న వరం. ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చడంలో నిస్వార్థంగా పనిచేస్తున్న ఆర్ డి టి ఆసుపత్రికి మేము సైతం అంటూ – భారత్ పెట్రోలు పంప్స్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ ఎం. విరూపాక్ష రెడ్డి, నాగేశ్వర రెడ్డి, శ్రీ కాశీ విశ్వనాథ్ , రమేష్ కుమార్, లక్షా యాభై వేలు విరాళం ఇచ్చారు. జిల్లా ప్రజల ప్రాణాలను గత సంవత్సర కాలంగా నిర్విరామంగా పనిచేస్తున్న యజమాన్యం సిబ్బందికి ధన్యవాదాలు తెలియచేసారు. కార్యక్రమంలో డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు, అధ్యక్షులు ప్రజా సైన్సు వేదిక, అనంతపురం లయన్స్ క్లబ్ ఎలైట్ చార్టార్ ప్రెసిడెంటు తాటికొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లయన్ వైష్ణవ శ్రీనాథ్, లయన్ నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## కోవిడ్ నిబంధనలు పాటించని దుకాణాల పై కేసులు నమోదు:టూ టౌన్ సి.ఐ కృష్ణయ్య, యెస్.ఐ రబ్బాని ఖాన్






నరసరావుపేట, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: లిలాక్ డౌన్ అమల్లో ఉన్నపుడు నిబంధనలకు వ్యతిరేకంగా కొంతమంది వ్యాపారస్తులు దుకాణాలు తెరిచి వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై టూ టౌన్ పోలీస్ వారు కేస్ నమోదు చేశారు..ప్రతి ఒక వ్యాపారస్తులు,దుకాణ దారులు తప్పనిసరిగా లాక్ డౌన్ నిబంధనలు పాటిరాలి ..ఉదయం 8 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు మాత్రవే వ్యాపారాలు నిర్వహించుకోవాలి ..దుకాణ యజమానులు, కొనుగోలు దారులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి..నిబంధనలు పాటించని వారి పై ఐ. పి.సి సెక్షన్ ల మేరకు కేసులు నమోదు చేస్తాం తెలిపారు.

## అక్రమాలు చేయు ప్రవేట్ ఆసుపత్రి వారిపై, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి

- **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ వినుకొండ రాజారావు**
- **డిస్ట్రిక్ట్ లెవల్ ఫ్లైయింగ్ స్వాడ్ లను ఏర్పాటు చేయాలి**
- **అధికంగా డబ్బులు వసూళ్లు చేస్తున్న, ప్రవేట్ ఆసుపత్రి వారిపై చర్యలు తీసుకోవాలి**



ఒంగోలు,మే 10, ప్రజాపాలన ప్రతినిధి: ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ద్వారా చికిత్స పొందటానికి ఉద్యోగికి మరియు కుటుంబ సభ్యులకు అవకాశం ఉంటుందని ప్రవేట్ ఆసుపత్రిలో నిఘానేత్రం లేనందున ,యాజమాన్యం వారి స్వంత ఇష్టారాజ్యంగా మారాయని దీనిని కంట్రోల్ చేయాలంటే తప్పనిసరి గా డిస్టిక్ లెవల్ ఫ్లైయింగ్ స్వాడ్ ను నియమించాలని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ వినుకొండ రాజారావు జిల్లా కలెక్టర్ పోలా భాస్కర్‌కు విజ్ఞప్తి చేసారు. కరోనాను కట్టడి చేసేందుకు ఉద్యోగులు, అధికారులు,ప్రజల ప్రాణాలను కాపాడంలో తమప్రాణాలను సహితం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారని, దానిలో భాగంగా అనేకమంది కోవిడ్ వ్యాధికి గురిఅగుచున్నారని , దాని ప్రభావం వారి కుటుంబ సభ్యులపైన కూడా వుంటుందని, ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ప్రవేట్ ఆసుపత్రిలో, వైద్యం పొందుతున్న కరోనా వ్యాధిగ్రస్తులైన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీం. ద్వారానే వైద్య సేవలు అందించాల్సిన ప్రవేటు ఆసుపత్రుల్లో, అధికంగా డబ్బులు వసూళ్లు చేస్తున్న విషయం బహిరంగరహస్యం అని, ఇలాంటివిధానంద్వారా ఉద్యోగులకుటుంబాలు ఆర్థికంగా అవస్థలు పడుతూ అప్పుల పాలవుతున్నారని, ఉద్యోగి, మరియు వారి కుటుంబసభ్యులు, ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం చేరే సమయం నుండి, చికిత్స పొందుతున్న విధానాన్ని, డిచ్చార్జి అయ్యేంత వరకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, జియో ట్యాగ్ ద్వారా గాని, మరే ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేట్ ఆసుపత్రిలో నిఘానేత్రం లేనందున ,యాజమాన్యం వారి స్వంత ఇష్టారాజ్యంగా మారాయని దీనిని కంట్రోల్ చేయాలంటే తప్పనిసరి గా డిస్టిక్ లెవల్ ఫ్లైయింగ్ స్వాడ్ ను నియమించాలని, యాజమాన్యం చేయు ఈ అక్రమాలపై, ఫ్లయింగ్ స్వాడ్ సభ్యులు, వాస్తవాలకనుగునంగా ఇచ్చే ఫిర్యాదు ఆధారంగా , “డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్” కింద కేసులు నమోదయ్యే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని , అంతిమంగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ద్వారా చికిత్స పొందటానికి ఉద్యోగికి మరియు కుటుంబ సభ్యులకు అవకాశం ఉంటుందని ఆవైపుగా జిల్లా కలెక్టర్ పోలా భాస్కర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ వినుకొండ రాజారావు వినతిపత్రం మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసారు.




## స్వర్గీయ పివి రావు గారి 72 వ జయంతి

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మాలల ఆరాధ్యుడు మాల మహానాడు వ్యవస్థాపకుడు స్వర్గీయ పివి రావు గారి 72 వ జయంతి కార్యక్రమం కృష్ణా జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు గోవర్ధన్ అధ్యక్షతన పాత ఎడ్లంక గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు దుర్మార్గులు వారి రాజకీయ స్వార్థం కోసం అన్నదమ్ములను కుట్ర పూరితంగా విడదీసిన ఏ బి సి డి వర్గీకరణను వ్యతిరేకిస్తూ మహోన్నత ఉద్యమం చేపట్టి విజయం సాధించడంతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ తన జీవితాన్ని జాతికి అంకితం ఇచ్చారని ఆ మహనీయుడి స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆర్టికల్ 9 ని రక్షించుకుంటామని చట్టపరంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ వర్గాల్లో చీలికను రాకుండా అడ్డుకుంటామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు కమిటీ సభ్యులు దోవా ఎల్లంకేశ్వరరావు.నాగరాజు. డి లక్ష్మణ్. భాను.ఎన్ ఆనంద్. ఎన్ చిటూ. తదితరులు పాల్గొన్నారు...


## ప్రకాశం జిల్లాలో కరోనా కల్లోలం - జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం

– విమర్శించిన సీపీఐ సీనియర్ నాయకుడు ఉప్పుటూరి ప్రకాశరావు



ఒంగోలు : ప్రకాశం జిల్లా లో కరోనా ం ి ి ి ి విలయతాండవం చేస్తుంది, రోజు రోజుకు పాజిటివ్ కేసులు పెరిగి పోతున్నాయి, మరోపక్క ప్రభుత్వ వైద్యశాల పేషేంట్లకు వసతులు కల్పించడంలో జిల్లా యంత్రాంగం విఫల అయిందని సీపీఐ సీనియర్ నాయకుడు ఉప్పుటూరి ప్రకాశరావు విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేపర్లలో, టివి చానల్స్ లాల్లో భారీగా ప్రచారాలు చేసుకోవాటమే కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం ప్రజల ఆరోగ్యం పట్ల వారి సేవలు శూన్యంగా ఉన్నాయి అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు లోని ప్రభుత్వ వైద్యశాల అయిన రిమ్స్ హస్పెటల్ అందుకు నిలువెత్తు నిదర్శనం అని ఆయన ఎద్దేవా చేశారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు వున్నారు, కానీ జిల్లాలో సామాన్య ప్రజలకు జిల్లా యంత్రాంగం అందిస్తున్న విధివిధానాలపె, సమీక్ష చేసే సమయం కూడా వారికి లేకపోవటం, ప్రకాశం జిల్లా ప్రజల దౌర్భాగ్యం అన్నారు. జిల్లాలో రోజువారీ పేషేంట్లకు పడకలు ఏర్పాటు చేయటానికి, లోపల ఉన్న పేషేంట్లు డిచ్చార్జ్ అవ్వాలి అంటూ, ఆరుబయట కుర్చీలల్లో మరియు కటిక నేల పై వైద్యం అందిస్తున్నారు అని, అయినా జిల్లా కు చెందిన మంత్రులు కానీ, జిల్లా కలెక్టర్ కానీ స్పందించకపోవటం చాలా విచారకరం అని ఆయన అన్నారు. ఇదే అదునుగా చేసుకున్న ప్రవేటు వైద్యశాలలు మాత్రం, విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, ప్రజా ఆరోగ్యాన్ని అడ్డం పెట్టుకొని కాసుల వర్షంలో తడిసి పోతున్నారు అని ఆయన తెలిపారు. జిల్లాలో అధిక నిధులు ప్రజా వైద్యానికి ఖర్చుచేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు, కరోనా పేషేంట్లకు పాచిపట్టిన భోజనం పెట్టటంలోనే, వారి నిబద్ధత తేటతెల్లం అవుతుంది అని ఆయన విమర్శించారు.

## ఆరుగురు అడ్మిన్లు ఆకస్మిక బదిలీ



PROCEEDINGS OF THE MUNICIPAL COMMISSIONER :: CHIRALA MUNICIPALITY
PRESENT: P.ISAIAH.

Roc.No.2361/2019/WS/C4. Dt. 07.05.2021

Sub:- Establishment - Chirala Municipality - Ward Secretariat - On Administrative grounds Certain transfers of Ward Administrative Secretary - Orders - Issued.

&&&

ORDER:

The following Administrative grounds Transfers / Arrangements are ordered with immediate effect :

1. Sri. Sk.Khadar Masthan, Ward Administrative Secretary, 9th Secretariat (MUNICIPAL PRIMARY SCHOOL GOLLAPALEM) is transferred and posted to 8th Secretariat (COMMUNITY HALL THOMASPETA).
2. Sri. D.Srinivasulu Reddy, Ward Administrative Secretary, 8th Secretariat (COMMUNITY HALL, THOMASPETA) is transferred and posted to 9th Secretariat (MUNICIPAL PRIMARY SCHOOL GOLLAPALEM).
3. Sri. Umareddy Krishna, Ward Administrative Secretary, 20th Secretariat (COMMUNITY HALL VITTAL NAGAR) is transferred and posted to 23rd Secretariat (COMMUNITY HALL MARIYAMMAPETA).
4. Smt Queeny Gona, Ward Administrative Secretary, 23rd Secretariat (COMMUNITY HALL MARIYAMMAPETA) is transferred and posted to 20th Secretariat (COMMUNITY HALL VITTAL NAGAR).
5. Sri P Kasi Mouli, Ward Administrative Secretary, 14th Secretariat (SWASHAKTHI BHAVAN KABELA, GOLLAPALEM-02) is transferred and posted to 6th Secretariat (SHADIKHANA,AR NAGAR).
6. Smt Mogili srivani, Ward Administrative Secretary, 6th Secretariat (SHADIKHANA, AR NAGAR) is transferred and posted to 14th Secretariat (SWASHAKTHI BHAVAN KABELA, GOLLAPALEM-02).

The above Ward Administrative Secretaries are hereby instructed to hand over and take over the charge of the said Secretariats immediately.

Commissioner
Chirala Municipality.

To:

చీరాల(ఒంగోలు) : వరిపాలనావరవైన కారణాలను చూపుతూ చీరాల మున్సిపాలిటీ పరిధిలోని ఆరుగురు స చి వా ల య ా ల అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులను మున్సిపల్ కమిషనర్ ఏసయ్య సోమవారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 9వ వార్డు అడ్మిన్ ఖాదర్ మస్తాన్ ను 8వ వార్డుకు, ఎనిమిదో వార్డు అడ్మిన్ డి. శ్రీనివాసులురెడ్డిని తొమ్మిదో వార్డుకు బదిలీ చేశారు. అలాగే 20 వ వార్డు అడ్మిన్ ఉమ్మారెడ్డి కృష్ణను 23వ వార్డుకు, ఇరవై మూడో వార్డు అడ్మిన్ గోనాను 20వ వార్డుకు బదిలీ చేశారు. 14 వవార్డు అడ్మిన్ కాశీ మౌలీని ఆరో వార్డుకు, ఆరోవార్డు అడ్మిన్ శ్రీవాణిని పధ్నాలుగో వార్డుకు బదిలీ చేశారు. వెంటనే ఈ ఆరుగురు అడ్మిన్ కార్యదర్శులు బదిలీ చేసిన నూతన స్థానాల్లో చేరాలని కమిషనర్ ఆదేశించారు.

# కొత్త ముఖాల కోసం తంటాలు

గుంటూరు, మే 10, :ఎంతసేపూ ఒకే హీరో అయితే చూసే వాళ్ళకు కూడా బోర్ కొట్టేస్తుంది. దానికి తోడు టీడీపీ మాదిరి ప్రాంతీయ పార్టీలలో ఒక్కరే ఏళ్ల తరబడి నాయకులుగా ఉంటారు. వారిని అట్టేబెట్టుకుని కొంతమంది నేతలు సీనియర్ల రూపంలో కొనసాగుతారు. చివరికి వీరంతా కలసి ఒక రొటీన్ పొలిటికల్ సినిమాను చాలా ఏళ్ళుగా ఏపీ జనాలకు చూపిస్తున్నారు. దాంతో విసిగిన జనాలు వేరే పార్టీల వైపు జారుతున్నారు. అయితే ఇది అత్యంత సహజమైన పరిణామంగానే చూడాలి. ఎల్లకాలం ఒకరినే చూడమంటే అది చికాకుగానే ఉంటుంది. ఈ రోత ఎక్కువ అయ్యే తెలుగుదేశం పార్టీ ఇపుడు ఇబ్బందులు పడుతోంది. అధికారం ఉన్న వైసీపీని చీల్చి చెండాడే కొత్త ముఖాలు అర్జంటుగా టీడీపీకి కావాలిట. ఎంతసేపూ దేవినేని ఉమ, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు వంటి వారే జగన్ మీద గొంతు చించుకుంటారు. ఇక రాష్ట్ర స్థాయిలో చంద్రబాబు, లోకేష్ నోరు చేసుకుంటారు. కానీ వీరంతా కూడా అసెంబ్లీలోనూ ఇలాగే జగన్ మీద చెడుగుడు ఆడుతూ కనిపిస్తారు. పైగా ఇలా ఏళ్ళూ పూళ్ళూ సాగుతున్న జగన్ వర్సెస్ బాబు రాజకీయాన్ని చూసిన జనాలు అసలు పట్టించుకోవడం కూడా మానేస్తున్నారు అన్నది టీడీపీ పెద్దలకు అందుతున్న సమాచారంగా ఉందిట.ప్రయోగాలు చేయడంలో చంద్రబాబు ఎపుడూ వెనకడుగు వేస్తారు అని పేరు. ఆయన పాత కాపులనే నమ్ముతారు. కొత్త వారికి ఒక పట్టాన చాన్స్ ఇవ్వరు. కానీ ఇపుడు చంద్రబాబు కూడా మారుతున్నారుట. న్యూట్రల్ గా ఉన్న వారిని కొత్త వారిని టీడీపీ మీద అభిమానం ఉండి పార్టీ ఫిలాసఫీని అధ్యయనం చేసిన వారిని ఇక మీదట అక్కున చేర్చుకోవాలని చూస్తున్నారుట. వారినే మీడియా ముందు పెట్టి జగన్ మీద విమర్శలు చేయిస్తే ఫలితం ఉంటుందని భావిస్తున్నారుట. జనాలు కూడా ఇలాంటి వారితో తొందరగా కనెక్ట్ అవుతారు అని కూడా చంద్రబాబు భావిస్తున్నారుట. ఇలా కరడు కట్టిన టీడీపీ సిద్ధాంతకర్తలను పెద్ద ఎత్తున పార్టీలోకి తీసుకుని వారికే పెద్ద పీట వేయాలని చంద్రబాబు నిర్ణయించారని అంటున్నారు.చంద్రబాబు కూడా ఎక్కువ మాట్లాడకుండా తెర వెనక ఉండాలని, కేవలం దర్శకత్వానికే పరిమితం కావాలని ఆలోచిస్తున్నారుట. ఇలా చంద్రబాబు అమలు చేయబోయే మాస్టర్ ప్లాన్ లో టీడీపీ అంటే ఇష్టపడే విద్యావంతులు యువకులు, మాజీ అధికారులు, వివిధ రంగాల నిపుణులు కూడా ఉంటారని తెలుస్తోంది. అలాగే ఇతర పార్టీల నుంచి వచ్చే కొత్త ముఖాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తున్నారుట. మంచి మాటకారులను తెచ్చి పసుపు పార్టీ వేదికల మీద కూర్చోబెట్టడం ద్వారా ఏపీలో జగన్ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాల మీద వారి నోటి నుంచే విమర్శల జల్లు కురిపించబోతున్నారుట. వారినే అధికార ప్రతినిధులుగా తీరుకోవడంతో పాటు, ఇతర పార్టీ పదవులను ఇస్తారని టాక్. మొత్తానికి చంద్రబాబు వ్యూహం కనుక అమలు అయితే షష్టి పూర్తి బ్యాచ్, సీనియర్లు టీడీపీ తెర మీద పెద్దగా కనిపించే చాన్స్ లేదని అంటున్నారు.

# అసలు సంగతి గాలికి వదిలి అనవసర విషయాలకు ప్రాధాన్య మిస్తున్న ప్రభుత్వాలు

డా. ముచ్చుకోట. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక
బాయినేని. నాగేంద్ర ప్రసాద్, కార్యదర్శి, గౌతమ్ బుద్ధా కార్మిక సమాఖ్య

అమరావతి, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియ ఒకడుగు ముందుకు మూడడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. రాష్ట్రాల ముఖ్యమంత్రులు దేహి అని అడిగితే వారానికి మూడు లక్షల వాయిల్స్ పంపుతున్నారు. దేశంలో ఇంతవరకు వ్యాక్సినేషన్ ప్రక్రియ 5 శాతం కూడా పూర్తి కాలేదు. మొదటి డోసు వేసుకుని రెండవ డోసు వేసుకోని వారు దాదాపు కోటి ఎనభై లక్షల మంది ఉన్నారు. ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకున్న దాదాపు ఇరభై కోట్ల మంది వ్యాక్సినేషన్ ఎప్పుడవుతుందాని ఎదురుచూస్తున్నారు. యాభై సంవత్సరాలు దాటి వ్యాక్సినేషన్ చేయించుకోలేని వారు ఇంకా 60 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో 45 శాతం మంది పట్టణాలలో ఉన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అని చెప్పే కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు వ్యాక్సినేషన్ పంపిణీ లో ఘోరంగా విఫలమైంది. వ్యాక్సినేషన్ ఒక్కటే కాదు ఆక్సిజన్ పడకల విషయంలో , ఆసుపత్రి కల్పన విషయంలో, డాక్టర్లను, నర్సులను, పారా మెడికల్ సిబ్బంది నియామకాలలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా జరగాల్సిన నియామకాలు జరుగలేదు. ఇక 18 నుండి 45 సంవత్సరాల వారికి వ్యాక్సినేషన్ మే నెల ఒకటో తారీఖు నుండి ప్రారంభవుతుందని ప్రచార ఆర్భాటం తప్ప దేశంలో ఒక్క చోట అములు కావడం లేదు. కోవిడ్ వాక్సిన్ మనకు దగ్గరగా ఉన్న పూణే , హైదరాబాదు నగరంలో ఉత్పత్తి అయితే అది న్యూ ఢిల్లీకి వెళ్లి అక్కడ నుండి రాష్ట్రాలకు సరఫరా అవుతున్నది. ఇక్కడే కేంద్ర పర్యవేక్షణ అధికారులను ఉంచి ఇక్కడ నుండి రాష్ట్రాలకు పంపవచ్చు. ఇక రెమిడీసేవారు ఇంజెక్షన్ తెలంగాణ నుండి ప్రతి వారానికి 3 మూడు లక్షల వాయిల్స్ ఉత్పత్తి చేస్తే తెలంగాణ కు ఏప్రిల్ నెలలో ఇచ్చింది కేవలం ఇరభై రెండు వేలు. ఇక రాష్ట్రాల్లో ఉండే ముఖ్యమంత్రులు - జార?ండ్ ముఖ్యమంత్రి సొరేన్ గారు ప్రధాని రాష్ట్రాల మొర ఆలకించడం లేదని ట్విట్టర్లో పెడితే, దీనికి ఏ పి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమాధానం ఇస్తారు - ఇలాంటి విపత్కర పరిస్థితులలో మనం దేశ ప్రధానికి అండగా ఉండాలి - మనం ఆరోపణలు ప్రత్యారోపణలు చేయకూడదని జవాబు ఇస్తారు. మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆంధ్రాలో ఎన్ 440 వేరియంట్ వైరస్ ప్రబలుతోంది అని ప్రెస్ మీట్ లో మాట్లాడితే, మా రాష్ట్రంలో 2019 వరకు సిబిఎన్ 420 వైరస్ ఉండేది అని ఒక మంత్రి సెలవిస్తాడు. చంద్ర బాబు కు నోటీసులు ఇవ్వడానికి కర్నూలు నుండి హైదరాబాదు కు పోలీసులు బయలుదేరి గత రెండు రోజులుగా అక్కడే ఉన్నారు. ఆయన మీద ఏకంగా క్రిమినల్ కేసులు పెట్టారు మన భజన పరులు. ప్రొద్దున లేస్తే ప్రెస్ మీట్లు పెట్టి - మన జిల్లాలో ఆక్సిజన్ కు కొదవలేదు, సాయంత్రానికి కనీసం ఆక్సిజన్ అందక పది మరణాలు. ఆసుపత్రులలో పడకలు కొదవ లేదు - ఒకే మంచం పై ఇద్దరు ముగ్గురు - మూడు గంటల క్రిందట చనిపోయిన వ్యక్తి పక్కనే ఒక యువకుడికి ఆక్సిజన్ అందిస్తున్న దృశ్యం, డాక్టర్లకు కొదవలేదు - ఆసుపత్రిలో 24 మంది వైద్య సిబ్బంది ఉంటే - 18 మంది కరోనా బారిన పడి అదే ఆసుపత్రుల్లో చేరుతున్నారు. మరణాలన్నీ సహజ మరణాలు - మరణాలన్నీ ఆక్సిజన్ అందక - డాక్టర్ల నిర్లక్ష్యం వలన జరిగినవని అర్థం. వెంటిలేటర్లు సగానికి పైగా పని చేయక పోవడం. చెడి పోయిన వాటిని మరమత్తులు చేయించక స్టోర్ రూముల్లో భద్రపరచడం, వెంటిలేటర్లను వినియోగించుకోలేని ఆసుపత్రి సిబ్బంది - హిందూపురంలో, గుంతకల్ ఆసుపత్రులలో ఇదే సమస్య. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు అవన్నీ గాలికి వదిలేసి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటున్నారు. మొన్న చంద్రబాబు మీద కర్నూలు లో కేసుపెడితే నిన్న లోకేష్ బాబు మీద అనంతపురంలో కేసు వేశారు. చాల రాష్ట్రాల్లో మందులు కొరత ఉందని, టీకాలు లేవని ఎస్ ఓ ఎస్ ద్వారా ఫోన్ చేసిన వారిని ఫిర్యాదు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఆత్మ నిర్భర్ భారత్ అంటే ఇదేనా ? గరీబ్ కళ్యాణ్ యోజన అంటే ఇదేనా ? ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ అంటే ఇదేనేమో ?

## వైసీపీలో 60 ప్లస్ రిటైర్మెంట్....

విజయవాడ, మే 10, :రాజకీయాలకు వయసుకు సంబంధం లేదు. అంతేకాదు.. ఏ ఉద్యోగంలో అయినా.. రిటైర్మెంట్ ఉంటుంది. సైనిక ఉద్యోగం అయితే.. మరింత ముందుగానే ఇంటికి పంపేస్తారు. ఇక, మిగిలిన ఉద్యోగాల్లో అయితే..ఏజ్ లిమిట్ పెట్టి.. అది తీరగానే ఇంటి ముఖం చూపిస్తారు. కానీ, రాజకీయాలలో అయితే.. వయసుతో పనిలేదు. ఎంత వయసు వచ్చినా.. రాజకీయాల్లో ఉండొచ్చు? పదవులు పొందొచ్చు. ఇదీ ఇప్పటి వరకు సాగిన పరిస్థితి. ప్రస్తుతం ఇతర పార్టీల్లో సాగుతున్న పరిస్థితి కూడా. అంతెందుకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు 70 ప్లస్. అయినా.. ఆయనే అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇక, ఇతర ఆ పార్టీ ఎమ్మెల్యేలను తీసుకున్నా.. కరణం బలరాం(ఇప్పుడు వైసీపీ మద్దతుదారు), గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటివారు కూడా 65 ప్లస్సే.. ఇక, ఇదే తరహాలో వైసీపీలోనూ కొందరు ఉన్నారు. కొందరు మంత్రులుగా కూడా ఉన్నారు. అయితే.. ఇప్పుడు టీడీపీ మాట పక్కన పెడితే.. వైసీపీ అధినేత జగన్ ఒక సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్టు ప్రచారం జరుగుతోంది. అదేంటంటే.. 60 ఏళ్లు నిండిన వారికి టికెట్లు ఇవ్వరాదని, ఇది ఒక రకంగా ఆయనకు కూడా ప్రతిబంధకమే. ఎందుకంటే.. ప్రస్తుతం 58 + ఏళ్ల వయసులో ఉన్న ఆయన వచ్చే ఎన్నికల నాటికి 60 ఏళ్లకు వచ్చేస్తారు. అయినప్పటికీ.. ఒక వ్యూహం ప్రకారం దీనిని అమలు చేయాలని అనుకుంటున్నారట.. జగన్. 60 ఏళ్లు నిండిన వారికి టికెట్ ఇవ్వరాదని.. ఒకవేళ అంత ప్రజాబలం ఉన్ననేతలైతే.. టికెట్లు ఇచ్చినా.. మంత్రి పదవులను ఎట్టిపరిస్థితిలోనూ ఇవ్వరాదని నిర్ణయించుకున్నట్టు వైసీపీలో ఒక అనధికార చర్చ సాగుతుండడం గమనార్హం. ఇది నిజమో కాదో.. తెలియదు కానీ.. నిర్ణయం మాత్రం సంచలనంగా మారిందని అంటున్నారు. ప్రస్తుతం .. ఈ విషయంపై వైసీపీలో జోరుగా చర్చ మాత్రం సాగుతోంది. ఈ నిర్ణయం వెనుక.. యువతను ప్రోత్సహించడంతోపాటు.. టీడీపీకి మరింత చెక్ పెట్టేందుకు అవకాశం ఉందని అంటున్నారు వైసీపీ సీనియర్లు. "నిర్ణయం మంచిదే. అయితే.. అమలు మాత్రం కష్టం" అని ఒక నేత చూచాయగా చెప్పుకొచ్చారు. మరి జగన్ నిజంగానే ఈ ఆలోచనను ఆచరణలో పెడతారా? లేక.. ఎవరికి వారు తప్పుకొంటేనే మంచిదని హింట్ ఇచ్చారా ? తెలియాల్సి ఉంది. ఎందుకంటే టీడీపీలో వృద్ధ నేతలు ఎక్కువయ్యే పార్టీని భ్రష్టు పట్టించారన్న టాక్ వచ్చేసింది. జగన్ ఈ విషయంలో ముందు నుంచే జాగ్రత్తలకు రెడీ అవుతోన్న పరిస్థితి ఉంది.

## ఢిల్లీలో ఆ ముగ్గురికి కీలక బాధ్యతలు

విజయవాడ, మే 10, :సీపీ ఎంపీల్లో అందరూ ఖాళీగా లేరు. అంటే.. ఎవరి బిజినెస్‌లలో వారు ఉన్నారా ? అంటే.. అలా కూడా లేదు. ఎందుకంటే.. గెలిచిన వారిలో సగం మంది.. కొత్తముఖాలే. సో.. వారికి అప్పుడే బిజినెస్‌లపై అంత వ్యూహం లేదు. అయినా.. అందరూ బిజీగానే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం.. జగన్ ఒక్కొక్కరికీ ఒక్కొక్క పని అప్పగించారు. కొందరిని మాత్రం పక్కన పెట్టారు. ఇలా.. కీలకమైన బాధ్యతలు అప్పగించిన వారిలో ముగ్గురు ఎంపీలు ముఖ్యంగా కనిపిస్తున్నారు. గుంటూరు జిల్లా నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్, కృష్ణాజిల్లా మచిలీపట్నం ఎంపీ బాలశౌరిలకు జగన్ ఢిల్లీలో మంచి బాధ్యతలు అప్పగించారు. అయితే.. వీరిలో ఇద్దరు మాత్రం.. అటు ఆ బాధ్యతలు చూస్తూనే.. ఇటు నియోజకవర్గంలోనూ యాక్టివ్ రోల్ పోషిస్తున్నారు. నరసారావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ ఇద్దరూ తొలిసారి ఎంపీలు అయ్యారు. వీరు స్థానిక రాజకీయాల్లో తిరుగులేని పట్టు సాధిస్తుండడంతో పాటు వ్యక్తిగత ఇమేజ్ పెంచుకుంటున్నారు. కానీ, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మాత్రం డిఫరెంట్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయనకు పెట్టుబడులకు సంబంధించి.. కేంద్రం నుంచి అనుమతులు.. విదేశీ ప్రయాణాలు.. వంటి బాధ్యతలను దీంతో బాలశౌరి ఎప్పుడైనా పని ఉంటే తప్ప.. తాడేపల్లికి వస్తున్నారు. లేకపోతే.. ఢిల్లీలోనే ఉంటున్నారని.. నియోజకవర్గంలో టాక్ నడుస్తోంది. ఈ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు అందరూ సీనియర్‌లు కావడం, దీనికితోడు.. మంత్రులు కూడా ఉండడంతో బాలశౌరికి పెద్దగా పనిలేకుండా పోయిందని అంటున్నారు. విచిత్రం ఏంటంటే బాలశౌరి నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యేలు తమ అనుచరులను ఏర్పాటు చేసుకున్నారు. అయినా ఆయన మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో చేసేదేం లేకుండా పోయింది. అయితే.. ప్రజల మధ్య మాత్రం మా ఎంపీని చూసి చాన్నాళ్లయింది ? అన్న టాక్ ఎక్కువ వినిపిస్తోంది. ఈ పరిణామాలతో ఎంపీ బాలశౌరిపై ఏమైనా వ్యతిరేకత వస్తోందా ? అనే సందేహాలు సైతం కలుగుతున్నాయి. అలాంటిదేమీ లేదు. కానీ.. స్థానికంగా ఒకసారి కాకపోయినా.. ఒకసారైనా .. ఆయన అందుబాటులో ఉండడమో.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడమో చేస్తే.. బెటర్ కదా.. ఈ తరహా ఇబ్బందులు ఉండవు కదా ? అని పార్టీ నేతలు ఆయనకు సలహాలు, సూచనలు జారీ చేస్తున్నారు. అయితే. ఢిల్లీలోనే తనకు సమయం సరిపోతోందని.. అంటున్నారు బాలశౌరి. ప్రస్తుతం జగన్ దగ్గర మంచి మార్కులు, గ్రాఫ్ ఉన్న ఎంపీల్లో ఈయన కూడా ఒకరు కావడం గమనార్హం.

## మళ్లీ బ్యాచ్ కడుతున్న గంటా

విశాఖపట్టణం, మే 10, :ఎవరు అవునన్నా కాదన్నా కూడా ఉత్తరాంధ్రా జిల్లాల్లో స్ట్రాంగ్ పొలిటీషియన్ గా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఉన్నారు. ఆయన రాజకీయం కూడా విలక్షణంగా ఉంటుంది. ఆయన నోరు విప్పి ఎవరి మీద హార్ష్ గా విమర్శలు చేయరు. తనను పదే పదే మాటలు అంటున్నా కూడా ప్రత్యర్థుల విషయంలో ఆయన సహనమే పాటిస్తారు. ఎపుడు ఎవరితో ఏ అవసరం ఉంటుందో అన్నదే ఆయన దూరాలోచన. ఆ లౌక్యమే గంటా శ్రీనివాసరావు పొలిటికల్ కెరీర్ సక్సెస్ కావడానికి కారణం అని కూడా అంటారు. ఇదిలా ఉంటే గంటా బ్యాచ్ ఒకప్పుడు మూడు జిల్లాలలో కళకళలాడేది. కానీ కొన్నేళ్ళుగా వారంతా చెల్లాచెదురు అయ్యారు. ఇంకా చెప్పాలంటే ఎవరి దారి వారి చూసుకున్నారు. విశాఖ జిల్లా నుంచి శ్రీకాకుళం దాకా గంటా శ్రీనివాసరావు బ్యాచ్ పెద్ద ఎత్తున ఉన్నారు. వారంతా వివిధ కారణాల వల్ల విడిగానే ఇపుడు రాజకీయం చేస్తున్నారు. కొందరు అయితే వైసీపీలో చేరిపోయారు. మరికొందరు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అయితే ఏపీలో వైసీపీ సర్కార్ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు గడిచాయి. ఇక అన్ని రకాల ఎన్నికలు కూడా ముగిసాయి. కొన్ని చోట్ల మాత్రమే నామినేటెడ్ పదవుల పంపిణీ ఒకటీ అరా అలా మిగిలి ఉంది. అది కనుక పూర్తి అయితే వైసీపీ నుంచి ఏ రకమైన ఆశలు ఉండవు అంటున్నారు. అవన్నీ చూసుకున్న మీదట గంటా శ్రీనివాసరావు బ్యాచ్ మళ్లీ ఆయన దగ్గరకే వస్తారు అన్న మాట అయితే వినిపిస్తోంది. విశాఖ జిల్లాలో చూసుకుంటే గంటా శ్రీనివాసరావు బ్యాచ్ లో మాజీ ఎమ్మెల్యేలు ఎస్ ఎ రహమాన్, పంచకర్ల రమేష్ బాబు, తిప్పల గురుమూర్తి రెడ్డి వంటి వారు ఉన్నారు. అలాగే విజయనగరం జిల్లాలో మాజీ మంత్రి సుజయ క్రిష్ణ రంగా రావు కూడా జై గంటా అంటారు. మాజీ ఎమ్మెల్యేలు మీసాల గీత, కొండపల్లి అప్పలనాయుడు వంటి వారు కూడా గంటా గూటి పక్షులుగానే చలామణీ అవుతూ వచ్చారు. ఇక శ్రీకాకుళం లో చూసుకుంటే కళా వెంకటరావుతో కూడా గంటా శ్రీనివాసరావుకు మంచి దోస్తీ ఉంది. వీరంతా ఇపుడు విడిగానే ఉంటున్నారు. విశాఖలో మాజీ ఎమ్మెల్యేలు వైసీపీలో చకోర పక్షులుగా పదవుల వేటలో ఉన్నారు. వారికి కనుక అక్కడ అన్యాయం జరిగితే మాత్రం మళ్ళీ గురువు నీడకే వచ్చి చేరుతారు అని అంటున్నారు. గంటా శ్రీనివాసరావు రాజకీయమే అలా ఉంటుంది. ఆయన ఏ పార్టీలో చేరినా, లేక ఉన్న పార్టీలో గట్టిగా నిలబడాలన్నా తన బ్యాచ్ నే బలంగా చూపిస్తారు. మరో మూడేళ్ళలో ఎన్నికలు ఉన్నాయి. గట్టిగా చెప్పలంటే చివరి ఏడాదే ఎన్నికల వేడి మొదలవుతుంది. కాబట్టి ఇప్పటి నుంచే గంటా శ్రీనివాసరావు పావులు కదుపుతారు అని అంటున్నారు. అందువల్ల గంటా బ్యాచ్ గా ఉంటే మాత్రం అందరినీ తాను ఉన్న పార్టీలో అకామిడేట్ చేయడానికే గంటా మొగ్గు చూపుతారు అంటున్నారు. ఆ విషయంలో ఆయన ముందే బేరం కుదుర్చుకునే అధినాయకత్వాలను ఒప్పిస్తారు అంటున్నారు. ఇపుడు విడిగా ఉంటున్నా ఏదో రోజున గంటా బ్యాచ్ అంతా ఒక్కటి అవడం ఖాయమన్న మాట అయితే ఉత్తరాంధ్రా జిల్లాల్లో కనిపిస్తోంది. గంటా శ్రీనివాసరావుకు కూడా తన రాజకీయం పటిష్టం కావాల్సిన అవసరం ఉంది కాబట్టి అందరినీ దగ్గరకు చేరదీస్తారు అంటున్నారు. మొత్తానికి గంటా బ్యాచ్ మళ్లీ స్ట్రాంగ్ అయితే అది ప్రత్యర్థులకు ఇరకాటమే అని చెప్పాలి మరి.

## జనసేన వైపు జ్యోతుల చూపు

కాకినాడ, మే 10, :లుగుదేశం పార్టీ ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో ఉంది. భవిష్యత్ అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. అయితే టీడీపీ నేతలకు ఉన్న ఆశ ఒక్కటే. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుతో ముందుకెళతాయని. అది జరిగితేనే తమకు రాజకీయ భవిష్యత్ ఉంటుందని అనేక మంది నేతలు భావిస్తున్నారు. ఇక టీడీపీ లో ఉన్న నేతలు జనసేన వైపు కూడా చూస్తున్నారు. ప్రధానంగా కాపు సమాజికవర్గం అధికంగా ఉన్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని టీడీపీ నేతలు జనసేన వైపు చూస్తున్నారు. ఇందులో ప్రధానంగా విన్పిస్తున్న పేరు జ్యోతుల నెహ్రూ. జ్యోతుల నెహ్రూ తెలుగుదేశం పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ఆయన ఇటీవల పరిషత్ ఎన్నికలను బహిష్కరిస్తూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకించారు. తాము బరిలోకి దిగుతామని ప్రకటించారు. అంతటితో ఆగకుండా టీడీపీ ఉపాధ్యక్ష పదవికి కూడా రాజీనామా చేశారు. తాను పార్టీని వీడటం లేదని జ్యోతుల నెహ్రూ చెప్పినప్పటికీ, ఆయన జనసేన వైపు చూస్తున్నారన్న టాక్ ఉంది. తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గానికి గతంలో ప్రాతినిధ్యం వహించారు. ఆయనకు నియోజకవర్గంలో మంచి పట్టుంది. కాపు సామాజికవర్గం అండతో ఆయన గెలుస్తూ వస్తున్నారు. టీడీపీ నుంచి 1994, 1999 ఎన్నికల్లో జ్యోతుల నెహ్రూ గెలిచారు. ఆ తర్వాత 2004, 2009లో ఓటమి పాలయ్యారు. టీడీపీ నుంచి 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. అక్కడి నుంచి తిరిగి వైసీపీలో చేరి 2014లో జగ్గంపేట నియోజకవర్గం నుంచి విజయం సాధించారు.

## రూరల్ నేతల కోసం పోటా పోటీ

నెల్లూరు, మే 10, :రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీకి సంస్థాగత ఓటు బ్యాంకు ఉంది. అదేవిధంగా ఒకప్పుడు కాంగ్రెస్‌కు కూడా మంచి ఓటు బ్యాంకు ఉండేది. అయితే.. కాంగ్రెస్ ఓటు బ్యాంకు పూర్తిగా వైఎస్ తనయుడు.. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ వైపు మళ్లిపోయింది. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి.. టీడీపీ ఓటు బ్యాంకును కూడా పూర్తిగా తమవైపు తిప్పుకోవాలనేది జగన్ ప్రయత్నం. ఇటీవల ఆయన ఈ ప్రయత్నాలను కూడా పెంచారు. దీంతో పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ మద్దతుదారులు పెద్ద ఎత్తున విజయం సాధించారు. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి మరింతగా ఈ ఓటు బ్యాంకును పెంచుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. జగన్ బలమే గ్రామీణ ఓటు బ్యాంకు. గత సాధారణ ఎన్నికల్లో పల్లె ప్రాంతాలు అన్నీ వన్‌సైడ్‌గా వైసీపీకి పట్టం కట్టాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణాల్లో వైసీపీకి అనుకున్న స్థాయిలో ఓటింగ్ రాలేదు. అయితే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక పథకాలు ద్వారా పట్టణ ఓటు బ్యాంకును కూడా జగన్ సుస్థిరం చేసుకున్నట్టు ఇటీవల పురపోరు ఫలితాలు చెప్పేశాయి. ఇక వచ్చే ఎన్నికల్లో పూర్తిగా గ్రామీణ ప్రాంత ఓటు బ్యాంకును వన్‌సైడ్ చేసేందుకు జగన్ ఇప్పటి నుంచే ప్లానింగ్‌తో వెళుతున్నారు. దీనికి గాను జగన్ ఎంచుకున్న ఏకైక మాత్రం రైతు భరోసా కేంద్రాలు. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. రైతులు, మహిళలు, వ్యవసాయ కూలీలు, కుటీర పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. వీటిని బలోపేతం చేయడం ద్వారా, రైతులకు అన్ని విధాలా మేళ్లు చేయడం ద్వారా ముందుకు సాగాలని జగన్ సంకల్పించినట్టే తెలుస్తోంది. దీనిలో భాగంగానే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా.. ఆయన రైతులకు ఇవ్వాల్సిన రుణాలు, ఇతరత్రా ఆర్థిక సాయం విషయంలో ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు. దీంతో గ్రామీణ ప్రాతాల్లో వైసీపీ పుంజుకుంటోందని అంటున్నారు పరిశీలకులు. అయితే.. ఇదే విషయంపై కన్నేసిన టీడీపీ తన సంస్థాగత ఓటు బ్యాంకును పోనివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ దఫా కమిటీల్లో గ్రామీణ నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని .. ఇప్పటికే సీనియర్ల నుంచి చంద్రబాబుకు సలహాలు వచ్చాయి.

# ఇంత బాధలో మేధో హక్కులా?

కరోనా విజృంభిస్తున్న వేళ విశ్వజనులకు వేగంగా వ్యాక్సిన్ అందించే అడుగులు పడుతున్నాయి. కోవిడ్ వ్యాక్సిన్ పేటెంట్ రక్షణను తాత్కాలికంగానైనా నిలిపివేయాలనే ప్రతిపాదనకు సానుకూల స్పందన వస్తోంది. అంటే, మేధో సంపత్తి హక్కుల మాఫీ అన్నమాట! ఏకాభిప్రాయం కుదిరితే వ్యాక్సిన్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ విశ్వవ్యాప్తమై సత్వరమే అందరికీ వ్యాక్సిన్ లభిస్తుంది. ఫలితంగా కరోనాపై మన ఉమ్మడిపోరు విజయావకాశాలు మెరుగవుతాయి. ఇదొక ఆరోగ్యకర వాతావరణానికి సంకేతం! ముఖ్యంగా వైద్యరంగంలో సరికొత్త సంస్కరణలకు తెరలేపడమే! కొన్నేళ్లుగా లోలోన రగులుతున్న ఈ అంశం ఇప్పుడు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) వేదికపైకి రావడం విశేషం. భారత్, దక్షిణాఫ్రికా చేసిన ప్రతిపాదనకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సానుకూలంగా స్పందించడం పెద్ద ముందడుగు. అమెరికా మరింత స్పష్టతతో వస్తే అప్పుడాలోచిస్తామని తాజాగా పేర్కొన్న యురోపియన్ యూనియన్ (ఈయూ), ఈ విషయంలో లోతైన చర్చకు తాము సిద్ధమే అనడం కొత్త మలుపు. ఇదివరకటి వారి వైఖరికిది పూర్తి భిన్నం. ఇప్పటికీ జర్మనీ, బ్రిటన్, స్విట్జర్లాండ్. నార్వే వ్యతిరేకిస్తున్నాయి. ఫ్రాన్స్ మాత్రం సానుకూలంగా స్పందించింది. 'పేటెంట్ హక్కులు తర్వాత, ముందు ప్రజల ప్రాణాలు కాపాడటం ముఖ్యం' అన్న ఫ్రాన్స్ లాంటి వైఖరే తాజా ముందడుగు వెనుక మూలసూత్రం. అందరూ ఒక్కటై, కరోనా మహమ్మారిపై పోరాడాల్సిన సంక్లిష్ట సమయంలో... ఏ కొందరి వాణిజ్య ప్రయోజనాలకో%--%లాభార్జనకో రక్షణ కల్పించడం సరికాదనేది రక్షణ సడలించాలనే వారి వాదన. కోవిడ్ వ్యాక్సిన్, దాని ముడిసరుకుల విషయంలో పేటెంట్ హక్కులున్న పరిమిత కంపెనీలు సంపన్న దేశాల్లోనే ఉత్పత్తులు జరుపుతున్నాయి. ఉత్పత్తి ఎక్కడ జరిపినా.. పంపిణీలో వివక్ష వల్ల ఆయా సంపన్న దేశాల్లో జరిగినట్టు టీకాలిచ్చే ప్రక్రియ ఇతర అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల్లో జరగటం లేదు. మహమ్మారిని తరిమికొట్టాలన్న విశాల లక్ష్యానికి ఇది విఘాతం. సంపన్న దేశాల్లో టీకాలివ్వడం రేపు సంపూర్ణమైనా, ఆ సమయానికి వ్యాక్సిన్ దొరక్క అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలు ఇంకా వైరస్‌తో పోరాడుతూ ఉంటే సమస్యను ఎదుర్కోవడంలో సమతూకం చెడుతుంది. ఉత్పరివర్తనతో వైరస్ మరిన్ని రూపాలు సంతరించుకొని వ్యాప్తి చెందడం వ్యాక్సిన్ పొందిన సంపన్నదేశాలకూ ప్రమాదమే! అలా కాక, పేటెంట్ రక్షణ కవచం తొలగి, ఉత్పత్తి%--%పంపిణీ వేగంగా విశ్వవ్యాప్తమైతే సకాలంలో టీకా ప్రక్రియ ముగించి మహమ్మారిని శాశ్వతంగా తరిమికొట్టవచ్చని సానుకూలవాదులంటారు. ఇందుకు భిన్నంగా, పేటెంట్ రక్షణను సడలించకూడదనే వారికీ కొన్ని వాదనలున్నాయి. సడలిస్తే ఉత్పత్తి ఎవరెవరి చేతుల్లోకో పోయి వ్యాక్సిన్ నాణ్యత పడిపోతుందని, వినియోగదారుల్లో విశ్వాసం సన్నగిల్లుతుందని వారంటారు. పైగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల్లో నాణ్యతా ప్రమాణాలుండవనే వాదనను వారు ముందుకు తెస్తున్నారు. ఇదొక తప్పుడు వాదన. వ్యాక్సిన్లు, ఇతర మందులకు పేటెంట్ హక్కులు ఖాయం చేసుకున్న తర్వాత ఇవే పెద్ద కంపెనీలు, పలు చిన్న కంపెనీలకు సబ్ కాంట్రాక్ట్ ఇవ్వడమో, స్వయంగా తామే రంగంలోకి దిగో ఆ పేద దేశాల్లోనే ఉత్పత్తి చేస్తుంటాయి. తేరగా మౌలిక సదుపాయాలు, చౌకగా కూలీలు లభించడం వల్ల అటు మొగ్గి ఇబ్బడిముబ్బడిగా లాభాలార్జిస్తున్నారు. మరి అప్పుడు లేని నాణ్యతా సందేహాలు, పేటెంట్ హక్కుల్ని సడలిస్తేనే వస్తాయా? నిజంగా ఉత్పత్తి నాణ్యతపై భయ%--%సందేహాలుంటే... విశ్వసనీయత కలిగిన సంస్థల పర్యవేక్షణ, గట్టి నిఘాతో అది సాధించుకోవచ్చు. మేధో సంపత్తి హక్కులు లేకుంటే పెద్ద పరిశ్రమలు భారీ వ్యయంతో పరిశోధనలకు, నూతన ఆవిష్కరణలకు, పెట్టుబడులకు ముందుకు రావంటారు. అందుకే, వారికి తగిన ఆర్థిక ప్రతిఫలం ఉండాలంటారు. అది కొంత నిజమే అయినా, ప్రస్తుత ఉపద్రవం తగ్గేవరకైనా పేటెంట్ హక్కుల్ని నిలిపివేయాలని కొన్ని దేశాలు కోరుతున్నాయి. ఈ విపత్కాలంలో ఓ వైపు లక్షలాది మంది ప్రాణాల్ని మహమ్మారి తోడేస్తుంటే, మరోవైపు కొన్ని కంపెనీలు పేటెంట్ రక్షణ కవచం నీడన పెద్దమొత్తం లాభాలార్జించడం ఎలా? సమంజసమనే సందేహం పుడుతోంది. ప్రజాధనంతో పనిచేసే విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాల్లో ప్రాథమిక శాస్త్ర పరిశోధనలు, ఆవిష్కరణలే ఆయా వ్యాక్సిన్ అభివృద్ధికి శాస్త్రీయ మూలమైనపుడు కంపెనీలకు అంతటి అపరిమిత హక్కులు ఎందుకనేది ప్రశ్న. మేధో సంపత్తి హక్కులు%--%బహిరంగ శాస్త్ర పరిజ్ఞానం వాదనలకు మధ్య ఇదో ఘర్షణ. ఇల్లు అలకగానే పండుగ కాదు. ఓటింగ్ పద్ధతి కాకుండా ఏకాభిప్రాయానికి మొగ్గే డబ్ల్యూటీవో లోని 164 సభ్య దేశాలు అంగీకరిస్తేనే ఏదైనా సాధ్యం. పేటెంట్ రక్షణకు సడలింపు ప్రతిపాదనను ఏ ఒక్కదేశం వ్యతిరేకించినా నిర్ణయం జరగదు. పెద్ద దేశాల చొరవతో ఏకాభిప్రాయం సాధ్యమే! పేటెంట్ రక్షణను సడలించాలి. సాంకేతికత బదిలీ జరగాలి. లైసెన్సింగ్ సులభమవాలి. అలా అని, అడ్డదిడ్డంగా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసి వినియోగదారుల కళ్లలో దుమ్ముకొట్టే సంస్థలు రాత్రికి రాత్రి పుట్టగొడుగుల్లా పుట్టి, డబ్బు దండుకొని, జారిపోవాలని ఎవరూ కోరుకోరు. పేటెంట్ హక్కుల సడలింపు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, ఉత్పత్తి వికేంద్రీకరణ, సమరీతి పంపిణీ, హేతుబద్ధమైన ధర... ఇవన్నీ సాకారమై కరోనా మహమ్మారిపై మానవ విజయం పరిపూర్ణం కావాలన్నదే అందరి కోరిక.

# బైపాస్ అంటే భయమెందుకు

గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీ అంటే చాలామందిలో చాలా సందేహాలు, అపోహలు ఉన్నాయి. కరొనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ సర్జరీ అన్నది కేవలం ఆఖరుప్రయత్నంగా మాత్రమే చేస్తారని, ఇది వయసు పైబడిన వారికి చేయకూడదని, సర్జరీ తరువాత జీవితం కుంటుపడిపోతుందని...ఇలా చాలా అపోహలు ప్రజలలో ఉన్నాయి. అయితే అటువంటి అనుమానాలు, కాని అపోహలు కాని అవసరం లేదని అంటున్నారు సన్‌షైన్ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఎ.ఆర్.కృష్ణప్రసాద్.



నేటి ఆధునిక వైద్య విధానంలో కరొనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్(సిఎబిజి) ఆపరేషన్ అనేది సాధారణంగా చేస్తున్న చికిత్స. ఇది ఒక్క హైదరాబాద్‌లోనే కొన్ని వందల సంఖ్యలో చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. అయినప్పటికీ నేటికీ అనేకమందికి ఈ బైపాస్ సర్జరీ మీద అనుమానాలు, అపోహలు, భయాలు, సందేహాలు నెలకొని ఉన్నాయి.

బైపాస్ సర్జరీ అంటే ఉప మార్గాన్ని సృష్టించడం. జబ్బుపడిన భాగాన్ని వదిలివేసి, ఆ భాగానికి అటూ ఇటూ ఉన్న అంచులను కలపడం. దీని ద్వారా గుండెకు రక్త ప్రసరణను మెరుగు పరచవచ్చు. తద్వారా వచ్చే ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోలేకపోవడం, ఆయాసం, అకస్మాత్తుగా సంభవించే ప్రాణహానికరమైన హార్ట్ ఎటాక్‌ను నివారించవచ్చు.

అపోహ: బైపాస్ అనేది ప్రాణాంతకమైన, ప్రమాదకరమైన ఆపరేషన్.

వాస్తవం: నిజానికి ఇది ప్రాణం కాపాడే ఆపరేషన్. అనేక ఆసుపత్రుల్లో నేడు నిష్ణాతులైన శస్త్ర చికిత్స నిపుణులు కేవలం 1 నుంచి 2 శాతం వరకు లైఫ్ రిస్క్ ఉందని నిరూపించారు.

అపోహ: బైపాస్ సర్జరీ అనేది చిట్ట చివరిగా, ఆఖరి ప్రయత్నంగా చేసే శస్త్ర చికిత్స.

వాస్తవం: ఇది అత్యధిక కేసుల్లో మంచి ఫలితం పొందటానికి మొదటిదిగా నిపుణులు సలహా ఇస్తారు.

అపోహ: వయస్సు మీరిన వారు ఈ ఆపరేషన్ చేసుకోరాదు.

వాస్తవం: 70 నుంచి 80 సంవత్సరాల వయస్సుగల వారు కూడా ఇతర ఆరోగ్య సమస్యలు లేకపోతే ఈ శస్త్ర చికిత్సకు అర్హులే. ఈ విధానం తాలూకు అతి ముఖ్యోద్దేశం రోగి తన సాధారణ జీవితాన్ని గడపడమే. వయస్సు అనేది వ్యాధిగ్రస్తునికి బైపాస్ చేయవలసి వస్తే నిర్ణయ హేతువు కాదు.

అపోహ: బైపాస్ తరువాత చాలా కఠినమైన నిబంధనలతో కూడిన జీవితం గడుపవలసి ఉంటుంది.

వాస్తవం: కేవలం 6 నుంచి 8 వారాల వరకు వైద్య సలహాలతో నిబంధనలు పాటించాలి. తరువాత చురుకైన జీవితం గడపవచ్చు.

అపోహ: బైపాస్ సర్జరీ ఒకటి కంటే ఎక్కువ రక్తనాళాలు మూసుకుపోతే చేస్తారు.

వాస్తవం: బైపాస్ సర్జరీ అనేది నేటికీ అత్యుత్తమమైన వైద్య విధానం. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 1 నుండి 2 నాళాలు మూసుకుపోయినా ఇది ఆవశ్యకం. నేటికీ వైద్య శాస్త్ర ఫలితాల ప్రకారం దీర్ఘకాలిక ఉపశమనంగా ఈ ఆపరేషన్ నిరూపించబడింది.

అపోహ: బైపాస్ సర్జరీ సంపూర్ణ చికిత్సగా సిఎడి(గుండె ఉపిరభాగంలోని కరొనరీ ధమనుల జబ్బు)లో భావిస్తారు.

వాస్తవం: దురదృష్టవశాత్తు ఈ నాటికీ దీనికి సంపూర్ణ చికిత్స లేదు. కేవలం రెండు ప్రక్రియలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. యాంజియో ప్లాస్టీ/స్టెంట్‌లు లేదా సర్జరీ. దీని సత్ఫలితాలు సుమారు 10 నుంచి 15 సంవత్సరాల వరకూ ఉంటాయి. సందర్భానుసారం అవసరమైతే మళ్లీ ఆపరేషన్ లేదా యాంజియోప్లాస్టీ కూడా చేయవచ్చు.

## గింజ గింజకో విలువ



దానిమ్మ గింజల రసాన్ని రోజుకో గ్లాసు చొప్పున తాగితే గుండె చక్కగా పనిచేస్తుంది. నిజమే.. కాని దానిమ్మ పండు గింజలు వలుచుకుని తినాలంటే మాత్రం కొద్దిగా కష్టం. కష్టమయినా దానిమ్మ గింజలు తింటే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. మరి అవేంటో తెలుసుకుందామా మిగతా పళ్లతో పోలిస్తే దానిమ్మపండులో యాంటాక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఈ యాంటాక్సిడెంట్లు శరీరంలోని హానికారక ఫ్రీరాడికల్స్‌ను నాశనం చేస్తాయి. అలాగే వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలో వీటి పాత్ర కీలకం. రెడ్ వైన్, గ్రీన్‌టీలతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ యాంటాక్సిడెంట్లు దానిమ్మ పండులో ఉంటాయి.

అలాగే జుట్టు రాలే సమస్య నుంచి బయటపడాలంటే దానిమ్మ గింజల రసాన్ని మించింది లేదు. జుట్టు కుదుళ్లకు బలాన్నిచ్చి, మందంగా ఉంచి, ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది దానిమ్మ రసం.

హార్మోన్ల అసమతుల్యత యాక్నె సమస్యకి కారణం. దానిమ్మ గింజలు యాక్నెను నివారించడంలో ముఖ్య భూమిక వహిస్తాయి. ఈ మ్యాజిక్ ఫ్రూట్ జీర్ణవ్యవస్థను సరిచేస్తుంది. రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. యాక్నె వల్ల దెబ్బతిన్న చర్మాన్ని బాగుచేస్తుంది.

ఈ పండులో అధిక మొత్తంలో ఐరన్ ఉం టుంది. ఐరన్ ఆక్సిజన్ రవాణాకి సాయపడుతుంది. ఆక్సిజన్ రవాణా సరిగా జరిగిందంటే చర్మం యవ్వనంతో మెరిసిపోవడం ఖాయం.


దానిమ్మరసాన్ని ముఖానికి రాసుకుంటే అది మంచి టోనర్‌లా పనిచేస్తుంది. చర్మంపై ఏర్పడే మచ్చలు, బ్లెమిషెస్‌ను తగ్గిస్తుంది దానిమ్మ. చర్మంపై ఉండే మృతకణాలను తొలగించాలంటే దానిమ్మే బెస్ట్.

ఒక గ్లాసు దానిమ్మ రసాన్ని ప్రతిరోజూ తాగితే రక్త సరఫరా బాగా జరుగుతుంది. దానివల్ల గుండె మీద ఒత్తిడి తగ్గుతుంది. రక్తం గడ్డలు కట్టకుండా చేసే గుణం దానిమ్మకు ఉంది.

వలిచేయండిలా...

దానిమ్మపండును అడ్డంగా కోయాలి. ఇలా చేసేటప్పుడు చాకుని దానిమ్మ పండులోకి మరీ లోతుకు పోనివ్వద్దు. గింజలకు చాకు తగిలితే రసం బయటకు వచ్చేస్తుంది. అందుకని గింజల వరకు వెళ్లకుండా పైపైన కోయాలి. దానిమ్మపండు చుట్టూరా చాకుతో కోశాక చేతులతో రెండు భాగాలు చేయాలి. ఒక సగాన్ని బోర్లించినట్టు పట్టుకుని తొక్కమీద గరిటెతో కొడుతుంటే పళ్లెంలోకి గింజలు వాన జల్లులా పడతాయి.

## రెండు గ్లాసుల బీరు.. గుండెకు మేలు!



మద్యపానం ఆరోగ్యానికి హానికరం.. టీవీల్లో, సినిమాహాల్లో మనకు తరచు వినిపించే.. కనిపించే నినాదాలు. కానీ, రోజూ రెండు గ్లాసుల బీరు అంటే సుమారు 290 మిల్లీలీటర్ల బీరు మన గుండెకు మంచిదని కొత్త అధ్యయనం చెబుతోంది! హార్వర్డ్ మెడికల్ యూనివర్సిటీ పరిశోధకులు 15 వేల మంది మందుబాబులపై (మహిళలు కూడా) అధ్యయనం చేశారు. వారానికి ఏడు డ్రింకులు, 7-14, 14-21, 21పైన డ్రింకులు చేసే 45-64 ఏళ్ల వయసున్న వారిపై అధ్యయనం చేశారు. అయితే యుక్త వయసు నుంచి నడివయసు వారి వరకు ఏడు డ్రింకుల తీసుకునే వారిలో గుండె జబ్బుల ప్రమాదం 20 శాతం తక్కువని తేలింది. అదే ఎక్కువ డ్రింకులు తీసుకున్న వారిలో 1,271 మంది పురుషులు, 1237 మహిళలు గుండె జబ్బుల బారిన పడ్డారని శాస్త్రవేత్తలు గుర్తించారు. అందుకే రోజు రెండు గ్లాసుల బీరు తీసుకుంటే గుండెకు ముప్పు తక్కువని చెబుతున్నారు.

## ఆస్పిరిన్‌తో మేలెవరికి?



అమెరికాకు చెందిన ప్రివెంటివ్ సర్వీసెస్ టాస్క్ ఫోర్స్ వారు ఆస్పిరిన్ మాత్రలకు సంబంధించి ఇటీవల మరో కొత్త ప్రతిపాదన చేశారు. గుండెపోటు, పక్షవాతాలకు గురి కాకుండా ఉండడానికి 50 - 59 ఏళ్ల మధ్య వయసున్న వారు తక్కువ మోతాదులో రోజూ ఆస్పిరిన్ మాత్రలు వేసుకోవడం మంచిదే అంటున్నారు. ముఖ్యంగా గుండెపోటుకు గురయ్యే ప్రమాదానికి చాలా దగ్గరగా ఉన్నవారికి ఈ మాత్రలు ఎంతో అవసరమని చెబుతున్నారు. ఈ తక్కువ మోతాదు ఆస్పిరిన్ 50 లోపు వయస్కులకు , అలాగే 70 ఏళ్లకు పైబడిన వారికి పెద్దగా ఉపయోగపడక పోవచ్చునంటూ వ్యాఖ్యానించారు. అయితే 60 ఏళ్ల వయస్కుల్లో గుండె పోటు, పక్షవాతం రాకుండా ఉంచడంలో ఇవి ఉపయోగపడవచ్చు కాకపోతే ఆ ప్రయోజనం కూడా చాలా పరిమితమే. అయితే ఓ పదేళ్ల పాటు రోజూ ఆస్పిరిన్ తీసుకుంటే వారికి పెద్ద పేగు కేన్సర్ వచ్చే అవకాశాలు బాగా తగ్గిపోతాయన్నారు. టాస్క్ ఫోర్స్ వారు ఈ విషయమై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి. 'గుండె జబ్బుల్ని నిరోధించడానికి ఆస్పిరిన్ మాత్రలు వేసుకునే వారు మలాశయ కేన్సర్ వచ్చే అవకాశాలూ తక్కువ. అయితే గుండె జబ్బులకు గురయ్యే పెద్ద ప్రమాదం లేనప్పుడు మలవాహిక కేన్సర్‌ను నివారించేందుకు ఆస్పిరిన్ తీసుకొమ్మని సూచించం. తక్కువ మోతాదు ఆస్పిరిన్ మాత్రల వల్ల ప్రాథమిక స్థాయిలో గుండెపోటు, పక్షవాతం, మలాశయ కేన్సర్‌లను నిరోధించే అవకాశాలు ఉన్నాయనేది వాస్తవం. ఇలాం టి ప్రమాదాలు ఉన్న 50 - 59 ఏళ్ల మధ్య వయస్కులు ఈ మాత్రలు తీసుకుంటే వారి జీవిత కాలం కనీసం పదేళ్లు కొనసాగే అవకాశం కూడా ఉంటుంద'ని వారు వ్యాఖ్యానించారు.

# కొలెస్ట్రాల్ తగ్గాలా?



కొలెస్ట్రాల్... ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తున్న పదం. గుండె జబ్బులకు మాత్రమే కాకుండా అనేక వ్యాధులకు ఇది కారణమవుతుంది. మరి కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా..? చదవండి....

సాధారణంగా ప్రతి ఒక్కరికీ రోజూ 20 గ్రాముల ఫ్యాట్ అవసరం అవుతుంది. ఇది రోజూ వంట నూనెలో లభిస్తుంది. ఇది శరీరానికి సరిపోతుంది. కాబట్టి ఇతర ఆహార పదార్థాల్లో అదనంగా లభించే ఫ్యాట్‌ను తగ్గించుకోవడంపై దృష్టి సారించాలి.

వంటనూనె ఒకే రకమైనది కాకుండా మార్చుకుంటుండాలి. ఒకసారి రైస్‌బ్రౌన్ అయిల్ తీసుకుంటే మరొకసారి గ్రౌండ్‌నట్, సన్‌ఫ్లవర్ ఆయిల్ ఇలా మార్చుకుంటూ వాడుకోవాలి.

వెల్లుల్లిలో ఐసిన్ అనే యాంటి అక్సిడెంట్ ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తనాళాల్లో క్లాట్స్ ఏర్పడకుండా కాపాడుతుంది.

వారంలో రెండు రోజులు చేపలు తినాలి. చేపల్లో ఒమెగా 3 అనే ఫ్యాటీ యాసిడ్ లభిస్తుంది. ఇది రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుంది. రక్తనాళాల్లో క్లాట్స్ ఏర్పడటాన్ని నిరోధిస్తుంది.

ఆలివ్ ఆయిల్‌లో మోనోశాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండె సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి.


గోధుమలో ఫైబర్, విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫైబర్ కొలెస్ట్రాల్‌తో బైండ్ అయి శరీరం నుంచి బయటకు పంపించి వేస్తుంది. ఫైబర్ గోధుమలోనే కాకుండా ఓట్స్, బార్లీ, రాగి, జోవర్‌లలో కూడా సమృద్ధిగా లభిస్తుంది.

పాలు, పాల ఉత్పత్తులు తీసుకోవాలి. పాల ఉత్పత్తుల్లో ఫ్యాటీ యాసిడ్స్ యాంటీ అక్సిడెంట్లు, పాలిఫెనాల్స్ ఉంటాయి. పాలిఫెనాల్స్ రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. గుండె సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి.

రోజూ ఒక ఆపిల్ తినడం అలవాటు చేసుకోవాలి. ఆపిల్‌లో ఐరన్, ఫాస్ఫరస్, కాల్షియం, పొటాషియం, విటమిన్-ఎ, బి, సి ఉంటాయి.


క్రమం తప్పకుండా రోజూ అరగంట పాటు వ్యాయామం చేయాలి.

## రోజుకు 3 కప్పుల కాఫీతో గుండెజబ్బులు దూరం



రోజు మొత్తంలో మూడు నుంచి ఐదు కప్పుల కాఫీని సేవించడం ద్వారా గుండె జబ్బులతో మరణించే ప్రమాదం 21 శాతం తగ్గిపోతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ఈ మేరకు ఇన్‌స్టిట్యూట్ ఫర్ సైంటిఫిక్ ఇన్ఫర్‌మేషన్ ఆన్ కాఫీ(ఐఎసఐసీ) నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. అంతేకాదు కాఫీ తాగని వారితో పోలిస్తే మూడు నుంచి ఐదు కప్పుల కాఫీ తాగేవారికి టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం కూడా దాదాపు 25 శాతం తగ్గుతుందని పరిశోధకులు తెలిపారు. మధుమేహ బాధితులకు గుండెజబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువనే విషయం గతంలోనే వెల్లడైంది. ఈ నేపథ్యంలో తాజా పరిశోధనతో కాఫీ మధుమేహాన్ని తద్వారా గుండె జబ్బుతో మరణించే ప్రమాదాన్నీ తగ్గిస్తుందని స్పష్టమైందని పరిశోధకులు వివరించారు. కాగా, నిత్యం రద్దీగా ఉండే రహదారులకు సమీపంలో నివసించే వారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువని మరో అధ్యయనంలో తేలింది. రోడ్లపై ప్రయాణించే వాహనాల శబ్దాలు, వాటి నుంచి వెలువడే కాలుష్యం.. చుట్టుపక్కల నివసించే వారి జీవితకాలాన్ని తగ్గిస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈమేరకు 86 లక్షల మందిని పరిశీలించి ఈ విషయాన్ని కనుక్కున్నట్లు లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రోపికల్ మెడిసిన్, ఇంపీరియల్ కాలేజ్ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది.

## అవకాడోతో ఆరోగ్యం..



రోజుకో అవకాడో పండును తినడం ద్వారా శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను బయటికి సాగనంపవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అంతేకాదు దీంతో గుండెజబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతోందని అమెరికా పరిశోధకులు చెబుతున్నారు. ఈమేరకు నలభై ఐదు మంది ఆరోగ్యవంతులైన స్థూలకాయులపై ఐదు వారాల పాటు పరిశోధన జరిపి ఈ విషయాన్ని కనుగొన్నట్లు వారు వివరించారు. ఈ అధ్యయనంలో భాగంగా.. 17 నుంచి 70 ఏళ్ల వయస్సున్న 45 మంది స్థూలకాయులను ఎంపిక చేసి వారికి గ్రూపులుగా విభజించారు. కొలెస్ట్రాల్ తగ్గించేందుకు ఒక్కో గ్రూపునకు ఒక్కో విధానాన్ని అవలంభించారు. సాధారణంగా తినే ఆహారంతో పాటు రోజుకో అవకాడో పండును తిన్న గ్రూపులో మిగతావారితో పోల్చితే చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోవడం గమనించినట్లు శాస్త్రవేత్తలు వివరించారు.

## క్రాన్‌బెర్రీ జ్యూసు గుండెకు మంచిది...



తక్కువ క్యాలరీలుండే క్రాన్‌బెర్రీ జ్యూసు రోజుకు రెండుసార్లు తాగితే గుండెకు ఎంతో మంచిదట. దీన్ని రోజూ తాగడం వల్ల గుండె జబ్బులు వచ్చే రిస్కు 10 శాతం, స్ట్రోక్ వచ్చే రిస్కు 15 శాతం తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. పండ్లను ఎక్కువ ఇష్టపడేవారు క్రాన్‌బెర్రీలను తప్పనిసరిగా తాము తినే పండ్ల జాబితాలో చేర్చాలని సూచిస్తున్నారు. తక్కువ క్యాలరీలు ఉన్న క్రాన్‌బెర్రీ జ్యూస్ వల్ల క్రానిక్ జబ్బులైన డయాబెటిస్, స్ట్రోక్స్, గుండెజబ్బుల తీవ్రతను తగ్గించవచ్చు. క్రాన్‌బెర్రీస్‌లోని పోలిఫెనాల్స్ వంటి ప్రొటెక్టివ్ కాంపౌండ్స్ శరీరానికి ఎంతో మంచి చేస్తాయి. పోలిఫెనాల్స్ శరీరం యొక్క సహజసిద్ధమైన రక్షణ వ్యవస్థను కాపాడతాయి. దీంతో ఆరోగ్యవంతమైన, సమతుల్యమైన జీవనశైలి అలవడుతుంది. శరీరారోగ్యం మెరుగుపడుతుంది.పోలిఫెనాల్స్ పుష్కలంగా ఉన్న క్రాన్‌బెర్రీస్‌పై ఇటీవల కొందరు శాస్త్రవేత్తలు ఒక అధ్యయనాన్ని కూడా చేపట్టారు. అందులో భాగంగా యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ తోడ్పాటుతో 50 ఏళ్ల పైనున్న ఆరోగ్యవంతమైన 56మందికి ఎనిమిదివారాలపాటు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. అధ్యయనం ప్రారంభంలో, ముగింపులో వీరి రక్తపోటు, బ్లడ్‌షుగర్, బ్లడ్ లిపిడ్స్, సి-రియాక్టివ్ ప్రొటీన్‌లను పరిశీలించారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న సభ్యుల్లో కొందరికి రోజుకు రెండు సార్లు తప్పనిసరిగా తక్కువ క్యాలరీలున్న క్రాన్‌బెర్రీ జూసును ఇచ్చారు. మరో గ్రూపు వారికి ప్లాసెబొ బెవరేజ్‌ని ఇచ్చారు. ఇది కూడా చూడడానికి క్రాన్‌బెర్రీ జ్యూసులాగ ఉండడమే కాదు దాని ఫ్లేవర్ సైతం క్రాన్‌బెర్రీని పోలి ఉంటుంది. ఇంతకూ ఈ అధ్యయనంలో తేలిందేమిటంటే క్రాన్‌బెర్రీ జ్యూసు తాగినవారు ఆరోగ్యంగా ఉండడంతోపాటు వారికి గుండెజబ్బుల రిస్కు 10 శాతం వరకు తగ్గింది. అలాగే స్ట్రోక్ రిస్కు కూడా 15 శాతం తగ్గింది. దీన్ని బట్టి అర్థమైన విషయమేమిటంటే పోలిఫెనాల్స్ మన శరీరాన్ని రక్షించడమే కాకుండా ఎన్నో జబ్బులు మన దరికి రాకుండా సంరక్షిస్తాయి. సో...మీరు కూడా ప్రతిరోజూ క్రాన్‌బెర్రీ జ్యూస్ తాగండి.... ఆరోగ్యంగా ఉండండి.

# ఆధునిక చికిత్సలతో గుండెకు రక్ష

కొన్ని రకాల గుండెజబ్బులు పుట్టుకతోనే వస్తే కొన్ని వయసు పెరిగే కొద్దీ వచ్చే ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా ఏర్పడతాయి. గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలతోపాటు వచ్చిన తరువాత చేసుకోవలసిన వైద్య పరీక్షలు, చికిత్సల గురించి తెలియచేస్తున్నారు సన్‌షైన్ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్.

గుండె జబ్బులు రాకుండా నివారించుకోవడం, వచ్చిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, గుండె జబ్బు నిర్ధారణ అయిన తరువాత చేయవలసిన శస్త్ర చికిత్సలు మొదలైన వాటిపై ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి చాలా వరకు ఒక అవగాహన ఉంది. దీనికి మన దేశంలో ఈ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం, వార్తాసాధనాల వల్ల ప్రచారం ఎక్కువగా జరగడం కారణం. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా 15 శాతం మేరకు ఈ వ్యాధి బారిన పడుతున్నారంటే దీనికి వారి జీవనశైలి, ఆహారపు అలవాట్లు మొదలైన వాటిలో వచ్చిన మార్పులు కారణం.

పుట్టుకతో వచ్చే గుండెజబ్బులు

పుట్టుకతో వచ్చే గుండెజబ్బులకు కొన్ని బలమైన కారణాలు ఉంటాయి. పర్యావరణం, రసాయనాలు, మందులు, ఇన్‌ఫెక్షన్లు, కొన్ని జన్యుపరమైన కారణాలు ఉంటాయి. కానీ పెద్దయిన తరువాత వచ్చే వ్యాధులు వివిధ అంశాలపై ఆధారపడి ఉంటాయి. గుండె నిర్మాణాన్ని అల్ట్రాస్రౌండ్ ద్వారా తెలుసుకోవచ్చు. ఎకో పరీక్ష ద్వారా కరొనరీ హార్ట్ డిసీజెస్‌ను గుర్తిస్తారు. ఛాతీ ఎక్స్‌రే కూడా అవసరమవుతుంది.

హార్ట్ ఎటాక్ ఎందుకు వస్తుంది?

గుండె కండరాలకు రక్తాన్ని ఇచ్చి పోషించే ధమనులు మూడు ఉంటాయి. కరొనరీ ధమనుల్లో రక్తం గడ్డ కట్టి రక్త ప్రవాహానికి ఆటంకం కలిగించినపుడు వచ్చే పర్యవసానమే హార్ట్ ఎటాక్. హృదయం లోపల రక్తం ఉన్నప్పటికీ గుండెకు రక్త సరఫరా జరగదు. దీనినే యాంజైనా అంటారు. ఈ పరిస్థితిలో రోగికి ఛాతీ నొప్పి, ఊపిరి తీసుకోలేకపోవడం, క్రమంగా ఎడమ చేతిలోకి నొప్పి పాకడం జరుగుతాయి. కొన్నిసార్లు తల తిరగడం, చెమటలు పట్టడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. సార్బిట్రేట్ అనే మాత్రను నోటి కింద పెట్టి కొంత వరకూ రోగిని రక్షించవచ్చు.

ప్రథమ చికిత్స అవసరం


గుండెపోటు వచ్చిన తరువాత 20 నిమిషాల్లో రోగిని ఆసుపత్రికి తరలించాలి. వెంటనే ఇసిజి తీస్తే చాలా వరకు ఉపయోగపడుతుంది. అవసరమైతే యాస్ప్రిన్ కూడా ఉపయోగపడుతుంది. రోగిని శ్రమ పెట్టకుండా ప్రథమ చికిత్స చేయాలి. ఆంబులెన్స్‌ను పిలవాలి.ఆసుపత్రికి వచ్చిన తరువాత తీసే ఇసిజి గుండెపోటును నిర్ధారిస్తుంది. ఇప్పుడు లక్ష్యం అడ్డుపడిన దానిని తొలగించడం లేదా దానిని కరిగించడం. లైటిక్స్ అనే మందు 50 నుంచి 60 శాతం మాత్రమే సత్ఫలితాన్ని ఇస్తోంది. స్ట్రెస్ టెస్టులు, సి.టి, యాంజియో, రేడియో న్యూక్లియర్ ఇమేజింగ్, కార్డియాక్ ఎంఆర్‌ఐ వంటివి చేస్తారు. రోగికి ముందుగా ఒక యాంజియో గ్రామ్ చేస్తారు. ఇది నేడు మణికట్టు వద్ద చిన్న కోత విధించి వేస్తున్నారు. దీని ద్వారా ఎన్నిచోట్ల మూసుకుపోయిందో కచ్చితంగా చూడవచ్చు. యాంజియోప్లాస్టీ లేదా సర్జరీ లేకపోతే రోగిని అదే రోజు డిస్చార్జ్ చేయవచ్చు.

యాంజియోప్లాస్టీ

యాంజియోప్లాస్టీ అవసరమైతే 100 శాతం అడ్డుకున్న నాళానికి ఒక సన్నని వైరు ద్వారా ఒక మెటాలిక్ సెంట్స్‌ఉ అమర్చి అడ్డు తొలగిస్తారు. ఈ ప్రక్రియలో దాదాపు 100 శాతం ఫలితాలు ఉంటాయి. ఇది అందరిలోను చేయవచ్చు. మళ్లీ గుండెపోటు వచ్చే అవకాశాలు తక్కువ. అడ్డుకట్టే అనేది చాలా క్లిష్టంగా మారితే కొన్ని ప్రత్యేక పరికరాల ద్వారా తొలగిస్తారు. ఈ దశలో శస్త్ర చికిత్సలు అవసరం కావు. రోగి రెండు మూడు రోజులు ఆసుపత్రిలో ఉండాలి. ఒకటి నుంచి రెండు వారాల్లో తన పని తాను చేసుకోవచ్చు. అనుభవం కలిగిన కార్డియాలజిస్ట్ పర్యవేక్షణలో ఇది జరగాలి. బెలూన్ డయలేషన్ 90 నిమిషాల్లో జరిగిపోవాలి. రోగి బంధువులు పర్యవేక్షకులతో మాట్లాడి తొందరగా నిర్ణయించుకోవాలి. కొంతమందికి పేస్‌మేకర్స్ వంటివి అవసరమవుతాయి.

బైపాస్ గ్రాఫ్టింగ్

మూసుకుపోయిన ధమనులు సరిచేయటానికి మరొక విధానం బైపాస్ గ్రాఫ్టింగ్ సర్జరీ. దీనిలో సిపిడి అవసరం ఉంటుంది. రెండు చోట్ల గ్రాఫ్టింగ్ చేసేటప్పుడు ఛాతీ లోపలికి మార్గం ఏర్పరుస్తారు. ఇందులో కోతలు ఎక్కువగా ఉండేవి కాని నేడు తక్కువ కోతలతో హార్ట్ లంగ్ మిషన్ అవసరం లేకుండా కూడా



ఈ సర్జరీ నిర్వహిస్తున్నాము. గుండెకొట్టుకోవడం స్థిరీకరింపచేసి అవసరమైన పరిహృదయ ధమనులు గ్రాఫ్టింగ్ చేస్తారు. ఇది 70, 80 సంవత్సరాలకు పైబడిన వారికి కూడా చేసి వారి జీవితకాలం పెంచవచ్చు. కేవలం 6 వారాలు జాగ్రత్తగా ఉండాలి. కొంతమందిలో రెండవసారి కూడా బైపాస్ సర్జరీ చేస్తారు. దీనిలో పూర్తిగా ఓపెన్ చేయకుండా సర్జరీ చేసి వ్యాధి ప్రబలత తగ్గిస్తారు. వ్యాధి వచ్చిన తరువాత కన్నా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యం. మంచి ఆహారం, వ్యాయామం, కొవ్వు పదార్థాల నియంత్రణ, ఒత్తిడి తగ్గించుకోవడం, డయాబెటిస్ ఉంటే అదుపులో ఉ

# రౌడీకి కొత్త పేరు పెట్టిన ఛార్మి



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పుట్టిన రోజు సందర్భంగా లక్షల మంది అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో సినీ ప్రముఖులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు తమకు ఉన్న అభిమానంను వివిధ మార్గాలుగా చూపిస్తూ రౌడీ స్టార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయగా సెలబ్రెటీలు కూడా ఆయనతో ఉన్న అనుబంధంను షేర్ చేసుకుని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి పుట్టిన రోజు విషెష్ తో పోల్చితే ఛార్మి విషెష్ చాలా స్పెషల్ గా ఉందంటూ టాక్ వినిపిస్తుంది.విజయ్ గురించి ఒక్క లైన్ లో చెప్పాలంటే 26 కేరట్ ల బంగారం అంటూ ఛార్మి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. విజయ్ తో ఉన్న ఫొటోను షేర్ చేసి బంగారం అంటూ సంభోదిస్తూ తనకు రౌడీ స్టార్ అంటే ఎంత ప్రత్యేకమైన అభిమానమో చెప్పకనే చెప్పింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ లైగర్ సినిమాలో నటిస్తున్నాడు. పూరి జగన్నాద్ దర్శకత్వంలో రూపొందుతున్న లైగర్ సినిమా కు ఛార్మి ఒక నిర్మాతగా వ్యవహరిస్తుంది. ఈమధ్య కాలంలో నటిగా పెద్దగా కనిపించని ఛార్మి వరుసగా సినిమాల నిర్మాణంపై ఆసక్తి చూపిస్తుంది.లైగర్ సినిమా ప్రారంభం అయ్యి చాలా కాలం అయ్యింది. కరోనా కారణంగా ఆలస్యం అవుతూ వస్తోంది. సినిమా ప్రారంభం అయినప్పటి నుండి సందర్భానుసారంగా ఛార్మి సోషల్ మీడియాలో విజయ్ దేవరకొండతో ఉన్న ఫొటోలను షేర్ చేస్తూనే ఉంది. ఈసారి ఆయన బర్త్ డే సందర్భంగా కొత్త పేరు పెట్టి అందరి అభిమానుల్లో ప్రత్యేకంగా నిలిచింది. విజయ్ దేవరకొండను ఇకపై ప్రేమగా ముద్దుగా బంగారం అంటూ పిలుచుకుంటారేమో చూడాలి.

# ఉదయనిధి ఇక సినిమాలకు గుడ్ బై చెప్పినట్లేనా..!



తమిళనాడులో ఇటీవలి ఎన్నికల్లో ఘన విజయం సాధించి ఎం.కె.స్టాలిన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆయన తనయుడు సినీ హీరో ఉదయనిధి స్టాలిన్ చెన్నై నగరంలోని చెపాక్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. 40 వేల కోట్ల పై చిలుకు ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించాడు. ఉదయనిధి రాజకీయాల్లోకి రాక ముందు సినీ హీరో గా బిజీ బిజీగా ఉన్నాడు. అయితే ఉదయనిధి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం తో ఇక సినిమాలకు గుడ్ బై చెబుతాడని కోలీవుడ్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉదయనిధి స్టాలిన్ 2008లో సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెడ్ జైంట్ మూవీస్ పేరుతో నిర్మాణ సంస్థను స్థాపించి నిర్మాతగా మారాడు. తన మొదటి సినిమాగా దళపతి విజయ్ త్రిష హీరోహీరోయిన్లుగా 'కురువి' అనే సినిమాను నిర్మించాడు. 2009లో ఆధవన్ 2010లో శింబు నయనతార కాంబినేషన్ లో తెరకెక్కిన మన్మధన్ సంచలన విజయం సాధించింది. ఆ తర్వాత ఉదయనిధి అంబు సెవెంత్ సెన్స్ సినిమాలను నిర్మించాడు. వరుసగా సినిమాలు నిర్మిస్తున్న సమయంలోనే 2012లో 'ఓరు కల్ ఓరు కన్నడి' సినిమాతో హీరోగా అరంగేట్రం చేశాడు. ఈ సినిమా తెలుగులో కూడా 'ఓకే ఓకే' పేరుతో రిలీజ్ అయింది. కాగా ఉదయనిధి ఎమ్మెల్యేగా ఎన్నికఅవడంతో ఇక సినిమాలకు గుడ్ బై చెబుతాడని కొద్దిరోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ విషయమై ఉదయనిధి తండ్రి స్టాలిన్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. ఉదయనిధి ఇక సినిమాలు మానేస్తాడని వస్తున్న ప్రచారం అంతా వట్టి పుకార్లేనని కొందరు అంటున్నారు. ప్రస్తుతం ఉదయనిధి నటిస్తున్న మూడు మూడు సినిమాలు సెట్స్ పై ఉన్నాయి.

## నెవర్ బిఫోర్ క్యారెక్టర్ తో 'ఎన్టీఆర్ 30' మూవీ..!




టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ సక్సెస్ లతో పాటు వరుసగా సినిమాసినిమాకు వేరియేషన్స్ – డిఫరెంట్ బాడీ లాంగ్వేజెస్ లతో నందమూరి అభిమానులను అలరిస్తున్నాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతోనే పాన్ ఇండియా స్టార్ గా అవతరించనున్నాడు ఎన్టీఆర్. అయితే ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ 30వ మూవీ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో చేయనున్నాడు. ఇదివరకు ఈ కాంబినేషన్ లో జనతాగ్యారేజ్ సినిమా విడుదలై సూపర్ హిట్ అయింది. ఈ సూపర్ హిట్ కాంబో సెకండ్ టైం జతకట్టే సరికి సినిమా పై ఇప్పటినుండే అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి.ప్రస్తుతం కొరటాల శివ మెగాస్టార్ చిరంజీవితో 'ఆచార్య' మూవీ తెరకెక్కిస్తున్నాడు. గత రెండేళుగా కొరటాల ఇదే సినిమా పై పనిచేస్తున్నాడు. నిజానికి గతేడాది విడుదల కావాల్సిన ఆచార్య మూవీ.. కరోనా ఫస్ట్ వేవ్ కారణంగా షూటింగ్స్ నిలిచిపోయి వాయిదాపడుతూ వచ్చింది. ఆఖరికి ఈ ఏడాది మేలో రిలీజ్ చేద్దామని మేకర్స్ ప్రకటించగా.. ఈసారి కరోనా సెకండ్ వేవ్ వచ్చింది. చివరిదశలో ఉన్నటువంటి ఆచార్య షూటింగ ఆగిపోయింది. అయితే ఈ సినిమా తర్వాత కొరటాల ఎన్టీఆర్ తో మూవీ ఆలస్యం చేయకూడదని నిర్ణయించుకున్నాడట. ప్రస్తుతం షూటింగ్ లేనందున ఆ సమయాన్ని ఎన్టీఆర్ స్క్రిప్ట్ కోసం కేటాయిస్తున్నాడు. కానీ ఈసారి స్క్రిప్ట్ లో భారీ మార్పులతో పాటు సాలిడ్ సబ్జెక్టు కూడా ఉండబోతుందని టాక్.ఎన్టీఆర్ పాన్ ఇండియా వైడ్ పరిచయం కాబోతున్నాడు. అంటే ఇకపై ఎన్టీఆర్ కూడా అలాంటి పాన్ ఇండియా సబ్జెక్టులు చేసే అవకాశం ఉంది. అయితే ఆ ఇమేజ్ దృష్టిలో పెట్టుకొనే కొరటాల బృందం స్క్రిప్ట్ సిద్ధం చేస్తోందట. మరి కొరటాల సినిమాలు అంటేనే ఖచ్చితంగా సందేశాత్మకంగా ఉంటాయి. మరి ఈసారి ఎలాంటి మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా తీయనున్నాడో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాలో ఎన్టీఆర్ ఓ తిరుగుబాటు దారుడుగా కనిపించనున్నట్లు సమాచారం. అదే క్యారెక్టర్ డిజైన్ చేస్తున్నాడట కొరటాల. అదిగాక ఇటీవలే సినిమా అనౌన్స్ మెంట్ తో పాటుగా 2022 ఏప్రిల్ 22న సినిమా రిలీజ్ అని డేట్ కూడా ప్రకటించారు. ఈ సినిమాను మిక్కిలినేని సుధాకర్ నిర్మిస్తుండగా.. కళ్యాణ్ రామ్ సమర్పిస్తున్నాడు.

## 'బంగార్రాజు' మనవడు అఖిల్?



నాగార్జున కలల ప్రాజెక్ట్ బంగార్రాజుని జులై నుండి పట్టాలెక్కించబోతున్న సంగతి తెలిసిందే. నాగ్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన విషయం తెలిసిందే. నిజానికి కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో సోగ్గాడే చిన్ననాయనతో హిట్ కొట్టడంతో అదే కళ్యాణ్ కృష్ణ తోనే నాగ్ బంగార్రాజు ప్రాజెక్ట్ చెయ్యాలని నిర్ణయించుకుని ఏళ్ళు గడుస్తున్నా ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్క లేదు. స్క్రిప్ట సరిగ్గా రాలేదని చాలా వెర్షన్స్ మార్చి మార్చి రాస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే మొత్తానికి నాగ్ ఓ చోట లాక్ అయ్యారట. దాంతో ఆ ప్రాజెక్ట్ గురించి నాగార్జున అఫీషియల్ గా ప్రకటించారు. ఈ నేపధ్యంలో ఈ చిత్రం కథ ఏమై ఉంటుందంటూ వార్తలు మొదలు అయ్యాయి. మీడియాలోని కొందరు కథకులు కథలు అల్లేస్తున్నారు. ఈ నేపథ్యంలో బంగార్రాజు స్టోరీ ఇదే అంటూ ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. వాళ్లు చెప్పేదాని ప్రకారం సోగ్గాడే చిన్నినాయనలో తండ్రి కొడుకుగా నాగ్ డ్యూయెల్ రోల్ చేస్తే..ఇక్కడ బంగార్రాజు లో కొద్ది మార్పులు చేసారట. నాగార్జున కొడుకుగా నాగ చైతన్య కనిపిస్తారట. అంతవరకూ బాగానే ఉంది. అయితే నాగచైతన్య చైతూ కొడుకుగా అఖిల్ కనిపిస్తారని చెప్తున్నారు. అయితే సినిమా చివర్లో అఖిల్ అలా మెరుస్తారంటున్నారు. కథలో అఖిల్ కు ఏమీ ప్రాధాన్యత ఉండదని చెప్తున్నారు.ఫస్టాఫ్ లో బంగార్రాజు పాత్ర ఇంటర్వెల్ అయ్యాక...నాగచైతన్య ఇంట్రడక్షన్..సెకండాఫ్ వీళ్లద్దరి మధ్యా సీన్స్ ఉంటాయిట. దాంతో నాగచైతన్య పాత్రని రమ్య కృష్ణ అమాయికంగా పెంచటం వంటివి చూపెడతారట.. అయితే అఖిల్ రోల్ చాలా తక్కువ అంటే జస్ట్ గెస్ట్ రోల్ లా ఉండబోతుందన్నమాట. ఇక బంగార్రాజు లో అదే ట్విస్ట్ అంటూ ప్రచారం మొదలయ్యింది. అయితే ఇందులో నిజమెంతో తెలియాల్సి ఉంది.ఇక టుబి ఫ్రాంక్ చెప్పాలంటే నాగార్జున కి ఈమధ్యన పెద్దగా ఏదీ కలిసి రావడం లేదు.. వరస డిజాస్టర్స్ తో మార్కెట్ పరంగా డల్ అయ్యాడు. ఎంతో ఆశలు పెట్టుకున్న వైల్డ్ డాగ్ నాగార్జునకి కి కలిసిరాలేదు. ఓటీటిలో హంగామా చేసింది కానీ థియోటర్స్ లో దేకింది లేదు. థియేటర్స్ లో ఫ్లాప్ గా నిలిచిన ఈ సినిమా ఓటిటిలో సూపర్ హిట్ అయ్యింది. ఇక ప్రవీణ్ సత్తారుతో నాగార్జున తన నెక్ట్స్ మూవీ చేస్తున్నా కరోనా కారణముగా ఆ మూవీ షూటింగ్ ఆగిపోయింది.

## సక్సెస్ వచ్చినా గిఫ్ట్స్ ఏంరాలేదు: 'వకీల్ సాబ్' డైరెక్టర్




టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇటీవలే ఇద్దరూ స్టార్ హీరో – దర్శకుడు కాంబినేషన్ లో మూడేళ్లు గ్యాప్ అనంతరం తెరమీదకు వచ్చిన సినిమా వకీల్ సాబ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధానపాత్రలో నటించిన ఈ సినిమాకు వేణుశ్రీరామ్ దర్శకత్వం వహించాడు. వీరిద్దరి నుండి చివరి సినిమాలు 2017లో విడుదలయ్యాయి. అయితే ఇన్నేళు గ్యాప్ తీసుకున్నప్పటికి పవన్ కళ్యాణ్ – వేణుశ్రీరామ్ ఇద్దరూ వకీల్ సాబ్ తో మాస్ రీఎంట్రీ అందుకున్నారు. ఇటీవలే విడుదలైన ఈ రీమేక్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. వకీల్ సాబ్ మూవీ హిట్ అటు హీరోకు ఇటు దర్శకుడికి మంచి నేమ్ తెచ్చిందని చెప్పాలి. అయితే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నటువంటి దర్శకుడు పలు విషయాలు షేర్ చేసుకున్నాడు. ఈ మధ్యకాలంలో సినిమా సూపర్ హిట్ అయితే నిర్మాతలు దర్శకులకు ఖరీదైన బహుమతులు ఇస్తున్నారు. అందుకు లేటెస్ట్ ఉప్పెన సినిమానే ఉదాహరణ. ఈ సినిమా బాక్సఫీస్ వద్ద సూపర్ హిట్ అవడంతో నిర్మాతలు డైరెక్టర్ బుచ్చిబాబుకు బెంజ్ కారు బహుమానంగా కొనిచ్చారు. కానీ వేణుశ్రీరామ్ వకీల్ సాబ్ లాంటి బ్లాక్ బస్టర్ అందించినా ఇంకా ఎలాంటి గిఫ్ట్ పొందలేదు అంటే షాక్ అవుతున్నారు సినీప్రేక్షకులు.అయితే ఈ విషయం పై మరోసారి డైరెక్టర్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసాడు. 'నేను ఇదివరకు ఎంసిఏ చేసాను. ఆ హిట్ సినిమాకు రెమ్యూనరేషన్ మాత్రమే తీసుకున్నాను. కానీ వకీల్ సాబ్ సూపర్ హిట్ అయింది. దీనికి కూడా కేవలం రెమ్యూనరేషన్ మాత్రమే పొందాను. ఇంకా ఏ బహుమానాలు నిర్మాతల నుండి రాలేదని చెప్పుకొచ్చాడు డైరెక్టర్. అలాగే నా డెబ్యూ మూవీ ఓమైఫ్రెండ్ ఫ్లాప్ అవ్వడంతో ఏడేళ్లు స్ట్రగుల్ అయ్యాను. పలు సినిమాలకు స్టోరీ డిస్కషన్స్ కూడా చేసాను. కానీ ఎవరు క్రెడిట్స్ ఇవ్వలేదు. కానీ నా స్థానంలో సుకుమార్ ఉంటే మాత్రం ఖచ్చితంగా సూసైడ్ చేసుకునేవాడినని అన్నట్లు చెప్పుకొచ్చాడు. చూడాలి మరి ఇకనైనా డైరెక్టర్ గిఫ్ట్ అందుకుంటాడేమో!

# అనుష్క ఆ ముచ్చట తీరుస్తుందా?



నిజానికి.. మన దగ్గర డిజిటల్ విప్లవం వేగం పుంజుకోవడానికి ఇంకో దశాబ్దంపైనే పట్టాల్సింది. కానీ.. కొవిడ్ నేపథ్యంలో అనివార్యంగా డిజిటల్ సినిమా ముందుకు వచ్చింది. బొమ్మ ప్రదర్శించడానికి థియేటర్లు లేకపోవడంతో మూవీ మేకర్స్.. వినోదం కరువైపోవడంతో ఆడియన్స్.. ఓటీటీ వైపు చూశారు. దీంతో.. డిజిటల్ ప్రాజెక్టర్ సక్సెస్ అయిపోయింది. దీంతో.. ఓటీటీలకు గిరాకీ పెరిగిపోయింది. ఓ వైపు సినిమాలు ప్రదర్శిస్తూనే.. వెబ్ సిరీస్ లను నిర్మిస్తున్నాయి ఓటీటీలు! దీంతో.. కొత్త రంగంపై పలువురు సినీ నటులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. కొందరు దూసుకెళ్తున్నారు కూడా. తెలుగులో టాప్ స్టార్లుగా వెలిగిన తమన్నా కాజల్ సమంత త్రిష నయనతార వంటి వారు వెబ్ సిరీస్ లోకి అడుగు పెట్టారు. అయితే.. స్వీటీ మాత్రమే ఇంకా ఈ వైపు చూడలేదు.అనుష్క నుంచి వచ్చిన లాస్ట్ మూవీ నిశ్శబ్దం. ఆ తర్వాత నుంచి ఇప్పటి వరకూ కొత్త సినిమా రాలేదు. తోటి స్టార్స్ వెబ్ సిరీస్ లో నటిస్తూ దూసుకెళుతున్నా.. తాను మాత్రం ఇంకా రాలేదు. టాలీవుడ్లో కోలీవుడ్లో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది అనుష్క. ఆమె ఫ్యాన్ బేస్ ఇప్పటికీ పటిష్టంగానే ఉంది. ఎన్నో హిట్ చిత్రాలిచ్చిన జేజమ్మకు ఎంతోమంది అభిమానులు ఉన్నారు.మరి వారిని అలరించడానికి ఎప్పుడు స్క్రీన్ పై కనిపిస్తుందో అర్థం కాకుండా ఉంది. ప్రస్తుతం తెలుగులో రిలీజ్ కావాల్సిన అనుష్క ప్రాజెక్టులు ఏవీ లేవు. నవీన్ పొలిశెట్టితో యువి క్రియేషన్స్ సినిమా అంటున్నారు. ఆ ప్రాజెక్టు ఓకే అయితే.. షూటింగ్ పూర్తయి రిలీజ్ అయ్యేనాటికి సంవత్సరం పడుతుంది. ఈ లోగా డిజిటల్ ప్లాట్ ఫాంలోకి అడుగుపెడుతుందేమో చూడాలి. ఆ ముహూర్తం ఎప్పుడో చూడాలి.

# మెరుపులు విరుపులతో కవ్వించడంలో స్పెషలిస్ట్



అందానికి అందం.. కవ్వింత తనలో తక్కువ కాదని ప్రూవ్ చేస్తోంది ఐశ్వర్య మీనన్. ఈ భామ లేటెస్ట్ షిమ్మరీ ఫోటోషూట్ అందుకు సాక్ష్యం. ఐశ్వర్య మిరుమిట్లు గొలిపే అందాలు ప్రస్తుతం అంతర్జాలంలో వైరల్ గా మారాయి. బ్లాక్ మిరుమిట్ల డిజైనర్ దుస్తుల్లో ఐశ్వర్య అందానికే అందం అన్న చందంగా మెరుపులు మెరిపించింది. ఈ ఫోటోల్ని యువతరం వైరల్ గా షేర్ చేస్తున్నారు.పదేళ్లక్రితం చాక్లెట్ బోయ్ సిద్ధార్థ్ సరసన లవ్ ఫెయిల్యూర్ చిత్రంలో నటించిన ఐశ్వర్యకు ఒక రకంగా లక్ చిక్కలేదు. ఆ తర్వాత తమిళం కన్నడ లో కొంతకాలం కెరీర్ సాగించింది. ఇప్పుడు మరోసారి టాలీవుడ్ లో అడుగుపెడుతోంది.క్రాక్ తో ట్రాక్ లో పడిన మాస్ మహారాజా రవితేజ 68వ సినిమాలో ఛాన్స్ దక్కించుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందులో వేరొక నాయికతో కలిసి రవితేజతో ఐశ్వర్య ఆడిపాడనుంది. త్రినాథరావు నక్కిన ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. రవితేజతో తనకు జాక్ పాట్ తగలగానే ఈసారి నిరూపించుకోవాలని కసిగా ఉందిట. ఇక ఐశ్వర్య మరోసారి తెలుగు చిత్రసీమలో వెలగాలని కలలుగంటోంది. మరి ఆశించిన ఆ ఒక్క హిట్టును మాస్ రాజా ఇస్తాడా లేదా చూడాలి.




ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన **బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.**
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో **మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.**
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. **కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.**
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ **మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.**

**ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...**

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
ఫూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్, జై ఫూలే, జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com